

# భద్రాద్రిలో వైభవంగా సహస్ర కలశాభిషేకం




8వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 25, ఫిబ్రవరి 2024 16 పేజీలు

# నెలాఖరు నుండి రెండు గ్యారెంటీల.. అమలు





**గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయం**
**తాగునీటి సమస్య నివారణకు ప్రాధాన్యత**
**మిషన్ భగీరథ నీరు సక్రమ సరఫరాపై దృష్టి**



**ఖమ్మం, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా రెండు గ్యారెంటీలను అధికారం చేపట్టగానే అమలు చేసింది. ఆ తరువాత మరో నాలుగు గ్యారెంటీల అమలుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే. దరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేసి విచారణ కూడా చేపట్టారు. ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించారు. ఈ క్రమంలోనే మరో రెండు గ్యారెంటీలైన ఉచిత విద్యుత్ రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెల్ల రేషన్‌కార్డు కలిగి 200ల యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వారికి గృహజ్యోతి పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు రంగం సిద్ధం చేసింది.

2 లో..



# మరో .. మూడు రోజులే!

## 28 నుంచి ఇంటర్ పరీక్షలు

**జిల్లాలో పరీక్షకు హాజరుకానున్న 19,477 మంది విద్యార్థులు**
**పోలీసు స్టేషన్‌లకు ప్రశ్నాపత్రాలు**
**ఫోన్ చేస్తే అందుబాటులోకి సైకాలజిస్టులు**
**పరీక్షా సెంటర్ కోసం లొకేటెడ్ యాప్**
**కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహణ**
**జిల్లా ఇంటర్ విద్యాధికారిణి బి.సులోచనారాణి**

**భద్రాచలం,ప్రభాతవార్త**
ఇంటర్ పరీక్షలకు మరో మూడు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉంది. ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 19,477 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరవుతున్నారు. ఇందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 10,200ల మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 9277 మంది

2 లో..

# న్యాయ వ్యవస్థపై సన్నగిల్లుతున్న విశ్వాసం

**ఐఏఎల్ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్**

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:**
పాలకవర్గాల, రాజకీయ నేతల జోక్యంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని రిటైర్డ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చంద్రకుమార్ పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ సమర్ధవంతంగా, నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని, లేదంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఛండీఘఢ్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు, సుప్రీం తీర్పును ఉదహరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) ఉమ్మడి ఖమ్మం జిల్లా తొమ్మిదవ మహాసభ శనివారం మకల భాస్కర్‌రావు ప్రాంగణం(డిపిఆర్‌సి)లో జరిగింది.

16 లో..



# ఎమ్మెల్సీ ఓటరు జాబితా సిద్ధం



16వ పేజీలో...

**కొత్తగూడెం, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**
వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలికి జరగనున్న ఎన్నికలకు ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలికి జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికలకు ముసాయిదా ఓటరు జాబితాను కలెక్టర్ విడుదల చేయగా, జిల్లాలో మొత్తం 36,926 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారన్నారు.

# నెల ఆఖరి నుండి రెండు గ్యారెంటీల అమలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నెల 22న హైద్రాబాద్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, ఆరు గ్యారెంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో సమీక్షించారు. ఈ రెండు పథకాలు అమలు విధి విధానాలపై చర్చించారు. రెండు, మూడు రోజుల్లో విధివిధానాలను ప్రకటించి ఈ నెల 29 నుండి అమలులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మార్చి మొదటి వారంలో విద్యుత్ బిల్లుల రీడింగ్‌లు తీసి వినియోగదారులకు అందజేయనున్నారు. 200ల యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వారికి జీరో బిల్లులు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దీంతో అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా కావాలనే విద్యుత్‌ను కట్ చేస్తే సస్పెన్షన్ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అకారణంగా విద్యుత్‌ను నిలిపివేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెవద్దని ముఖ్యమంత్రి ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తం అయ్యారు. పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. విద్యుత్ సరఫరాలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలోనే 200ల యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వారికి మార్చి నెల నుండి విద్యుత్ బిల్లులు చెల్లించే అవసరం ఉండదు. అదేవిధంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందించేందుకు గాను విధి విధానాలను రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అర్హులందరికి గ్యాస్ సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందించే విషయంలో లోపాలు ఉంటే అధిగమించేందుకు అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన వారందరూ ఈ రెండు పథకాలను నిర్ణయించిన విధి విధానాల ప్రకారం పొందవచ్చు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల్లో తప్పులు చోటు చేసుకుంటే సవరించేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. విద్యుత్ బిల్లుల కలెక్టర్ సెంటర్‌లు, సర్వీస్ సెంటర్‌లన్ని ఈ సవరణ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. దరఖాస్తులు చేసుకోని వారు సైతం తిరిగి చేసుకునే అవకాశం కూడా కల్పిస్తూ ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు అదే పనిలో నిమగ్నమయ్యారు. ఎట్టకేలకు మరో రెండు గ్యారెంటీలు మార్చి మొదటి వారం నుండి పూర్తి స్థాయిలో అమలులోకి రానున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకుంటుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వర్షపాతం నమోదు తగ్గింది. ఫిబ్రవరి మాసంలోనే భూగర్భ నీటిమట్టం అడుగంటింది. బోర్లు, బావులు ఎండిపోతున్నాయి. చెరువులు, కుంటల్లో సైతం నీటిమట్టం తగ్గింది. గ్రామాల్లో నిర్మించిన మంచినీటి ట్యాంకులు నిండని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్యల నెలకొంది. తాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ఈ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నగరాలు, పట్టణాలు, గ్రామాలు, ఆవాస గ్రామాలకు సైతం మంచినీరు అందేలా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. పనిచేయని బోర్ల మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న నీటి వనరులు అన్నింటిని పునఃరుద్దరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో గ్రామాలకు సక్రమంగా సరఫరా కావడం లేదు. దీంతో అధికారులు ఎక్కడ లోపాలు ఉన్నాయో సవరించే పనిలో నిమగ్నమయ్యారు. అధిక గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద నిర్మించిన ట్యాంకులకు నీరు అందడం లేదు. తరుచుగా పైపులైన్‌లు లీక్ అవ్వడంతో నీరు వృధాగా పోతుంది. ఈ క్రమంలోనే మిషన్ భగీరథ నీటి సక్రమ సరఫరాపై అధికారులు దృష్టి సారించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ వేసవిలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావద్దని అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ తాగునీటి సమస్య నివారణకై చర్యలు తీసుకుంటున్నారు.



## అటవీ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలంలోని ఎస్ఎస్‌జీఎస్ సంస్థ కార్యాలయం నందు అటవీ వ్యవసాయ పద్ధతులపై గిరిజన ఉప పథకం కింద ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైద్రాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డా.ఏ.వి.రామాంజనేయులు ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీష్ సహకారంతో జరిగిన శిక్షణ ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ డా.వి.లక్ష్మీనారాయణమ్మ, కేవీకే సైంటిస్ట్ శివ, ఎస్ఎస్‌జీఎస్ సంస్థ 12 మండలాల 24 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఐటీసీ/ఎమ్మెస్కె సహకారంతో ఎస్ఎస్‌జీఎస్ సంస్థ వారు జామాయిల్ సాగు ద్వారా రైతుల ఆదాయం పెరగడానికి చూస్తున్న కార్యక్రమాలు, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై గురించి వివరించారు. డా.రామాంజనేయులు జామాయిల్, ఆయిల్‌ఫాం, జీడీ మామిడి, కుంకుడు, మామిడి శ్రీగంధం, వివిధ రకాల చెట్ల పెంపకం, వాటిలో లాభసాటిగా సాగు చేయదగిన అంతరపంటలు, నీరు, ఎరువుల యాజమాన్యంలను గురించి విపులంగా వివరించారు. ఈ పంటలలో వచ్చే చీడ పీడలను నియంత్రించి అధిక దిగుబడిని పొందడానికి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను కేవీకే కొత్తగూడెం డా.వి.లక్ష్మీనారాయణమ్మ వివరించారు. కేవీకే సైంటిస్ట్ శివ ఆయిల్‌ఫామ్‌లో వచ్చే చీడ పీడల నివారణ చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌జీఎస్ సంస్థ పీసీ గణేష్, అరుణ్, ప్రవీన్, సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరో మూడు రోజులే ...!

(మొదటి పేజీ తరువాయి..)

**-పోలీసు స్టేషన్‌లకు ప్రశ్నాపత్రాలు**

ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి తొలిదఫా ప్రశ్నాపత్రాలు శనివారం జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్‌లకు చేరాయి. ఆదివారం మిగతా ప్రశ్నాపత్రాలు కూడా చేరే అవకాశం ఉందని తెలిసింది. ఇంటర్ పరీక్షల నిర్వహణకు 3 రకాల సెట్ల పరీక్ష పేపర్‌ను వినియోగిస్తారు. పరీక్ష రోజున ఉదయం డ్రా తీసి ఆయా పరీక్ష నిర్వహకులకు సమాచారం అందజేస్తారు. డ్రాలో ఏ సెట్ అయితే వస్తుందో ఆ సెట్ పరీక్ష పత్రాలను పోలీసు స్టేషన్ నుండి తీసుకోవాల్సి ఉంటుంది. పోలీసు స్టేషన్‌లో ప్రశ్నాపత్రాలను పోలీసు పహారా నడుమ భద్రపరిచారు.

**-ఫోన్ చేస్తే అందుబాటులోకి సైకాలజిస్టులు**

ఇంటర్ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థిని, విద్యార్థులు తరుచూ మానసిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ పరిస్థితిని గమనించి విద్యార్థుల సౌకర్యార్థం ఈ ఏడాది ఇంటర్ బోర్డ్ ప్రత్యేక సైకాలజిస్టులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎవరైనా బాలబాలికలు మానసిక పరమైన సమస్యలు ఉంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేస్తే సైకాలజిస్టులు అందుబాటులోకి వచ్చి వారికి ధైర్యాన్ని చెప్తారు. పిల్లల మానసిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఈ ఏడాది ఈ విధమైన ఇంటర్ బోర్డు చేసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే చాలా ఉపయోగకరమని విద్యావేత్తలు తెలియజేస్తున్నారు.

**-పరీక్షా సెంటర్ కోసం లోకేటెడ్‌యాప్**

పరీక్షా సెంటర్ తెలుసుకునేందుకు లోకేటెడ్ యాప్‌ను కూడా ఇంటర్ అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. హైద్రాబాద్ తదితర పెద్ద పెద్ద సిటీల్లో పరీక్షల కేంద్రాలకు విద్యార్థులు సమయానికి హాజరుకాలేకపోవడం ఆచూకి తెలుసుకోవడంలో జాప్యం అవ్వడం తదితర సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ యాప్‌ను వినియోగంలోకి తీసుకువచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమతమ మొబైల్‌లో ఈ యాప్‌ను డైన్‌లోడ్ చేసుకుని టీఎస్‌బీఐఈ స్టూడెంట్స్ సర్వీస్ హాల్ టిక్కెట్ నెంబర్ టైప్ చేస్తే సెంటర్ తెలుసుకునే అవకాశం ఉంది.

**-కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వాహణ**

**-జిల్లా ఇంటర్ విద్యాధికారిణి బి.సులోచనారాణి**



జిల్లాలో ఇంటర్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశాం. ఉదయం 8 గంటలకే విద్యార్థిని, విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయిన పరీక్ష సెంటర్‌లకు అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాం. టాయిలెట్స్‌ను కూడా ఏర్పాటు చేశాం. పరీక్ష రాసే బాలబాలికలు ఎటువంటి ఒత్తిడికి గురి కావద్దు. ప్రశాంత వాతావరణంలో పరీక్షకు హాజరుకండి. ఏ సమస్య ఉన్నా పరీక్ష సెంటర్‌ల నిర్వాహకుల దృష్టికి తీసుకురండి.

## నేను ఎవ్వరినీ బెదిరించలేదు

### సమావేశంలో బాధితుడు గోపాల్‌రావు

ఖమ్మం,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :




నేను ఎవ్వరిని బెదిరించలేదని, ఉమ్మడి ఆస్తిలో వచ్చిన వాటాను 3భాగాలుగా చేసి పెద్దల సమక్షంలో అందరికి న్యాయం జరిగేలా కృషి చేశానని కల్లూరుకు చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి మేకల గోపాలరావు శనివారం తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తన వదిన కృష్ణకుమారి ఆరోపిస్తున్న దాంట్లోఅల వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆస్తిగా ఉన్న ఇల్లులు, ఇతర ఆస్తులు వాటాల వారీగా పంపకాలు చేయడం జరిగిందని, తన సొంత ఖర్చుతో వైద్యానికి ఖర్చు చేశానని తనకు రావాల్సిన డబ్బులు వారు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ ప్రోత్సాహంతో కొందరు వ్యక్తులు వెనుక ఉండి కృష్ణకుమారి ద్వారా ఇబ్బందులకు గురి చేస్తూ తనపైనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

# అట్టహాసంగా హార్వెస్ట్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం






ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

స్థానిక హార్వెస్ట్ (ప్రైమరీ పాఠశాలలో 22వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ప్రముఖ గైనకాలజిస్ట్ డా॥ బోడేపూడి శైలజ, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్ పార్వతిరెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ బోడేపూడి శైలజ మాట్లాడుతూ.... నేటి సమాజంలో పోటితత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా సువిశాల ప్రాంగణంలో హార్వెస్ట్ పాఠశాలను నెలకొల్పి గత 2దశాబ్దాలుకు పైగా విజయవంతంగా ముందుకు వెళుతూ.. ఎంతోమందిని ఉన్నత విద్యాలయాలకు పంపిన ఘనత హార్వెస్ట్ పాఠశాలకు సొంతమన్నారు. ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించడమే హార్వెస్ట్ విద్యా సంస్థల అభిమతమని, పాఠశాల విద్యలో అనేక మార్పులకు సమయం వచ్చిందని హార్వెస్ట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ రవిమారుతి పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి తమ విద్యాసంస్థల్లో చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించి విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించడంలో ఎప్పుడూ ముందుంటున్నాయని చిన్నారులకు చిన్ననాటి నుండే ప్రపంచమంతటిని పరిచయం చేస్తున్నామని అన్నారు. అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు9, హార్వెస్ట్ విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీగా మారిన అగ్ని ప్రమాదాలు

వరిగడ్డి టార్గెట్..! అంతు చిక్కని ఘటనలు- రాత్రి 10గంటలు... 12గంటల మధ్యన ప్రమాదాలు

అగ్ని ప్రమాదంలో వరిగడ్డి దగ్ధం... రూ. 20వేలు నష్టం-15రోజుల వ్యవధిలో నలుగురు రైతులకు భారీ నష్టం

## పెట్రోల్ పోసి తగలబెట్టారని రైతుల ఆరోపణ

కారేపల్లి, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) : రాత్రి సమయం 10గంటలు దాటుతుందంటే సింగరేణి మండలం మాదారం గ్రామంలో ఏదో ఒక ప్రాంతంలో వరిగడ్డి వాముకి నిప్పంటుకోని తగతబడిపోవడం మాములు అయింది. వరుసగా అగ్ని పమాదాలు జరుగుతున్న ఈ ఘటనలకు బాధ్యులైన వ్యక్తులు గుర్తించకపోవడంతో రాత్రి సమయాల్లో రైతుల కంటికి కునుకు లేకుండా పోయింది. వరిగడ్డి వాముల పరిసరాల్లో విద్యుత్ లైట్లు అమర్చుకోవడంతో నింధితులను గుర్తించే క్రమంలో పాపం రైతులు అనేక అగచాట్లు పడుతున్నారు. ఈమిస్టరీ ఎప్పుడు వీడిపోతుందోనని అనేక మంది రైతులు నిరీక్షిస్తున్నారు. వరుసగా జరిగిన సంఘటనలను బట్టి చూస్తే యాధృచికంగా జరిగినట్లు కనబడటం లేదు. పలువురు రైతులు మాత్రం పెట్రోల్ పోసి ముట్టించారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి పోలీస్ స్టేషన్‌లో బాధిత రైతులు ఫిర్యాదు చేశారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో చాగంటి హన్మంతరావుకు చెందిన వరిగడ్డి వాము అగ్ని ప్రమాదానికి గురి కావడంతో రూ. 20వేలు పైగా నష్టం వాటిల్లింది. సకాలంలో స్థానికులు అందించడంతో సమీపంలోని వరిగడ్డి వాములకు నిప్పు అంటుకోకుండా రక్షించగలిగారు. బాధిత రైతు హన్మంతరావు తెలిపిన వివరాల ప్రకారం... ఎకరం 10గుంటలకు సంబందించి సుమారు రూ. 20వేలు విలువచేసే వరిగడ్డి అగ్నికి ఆహుతి అయినట్లు తెలిపారు. ఏలా నిప్పు అంటుకుందో గుర్తించలేకపోయామన్నారు. 3రోజుల క్రితం గతంలో అగ్ని ప్రమాదానికిగురై రూ. 1,20వేలు పైగా వరిగడ్డి తగలబడటంతో రూ. 20వేలు పైన నష్టం వాటిల్లింది. అయితే గత 15రోజుల వ్యవధిలో నలుగురు రైతులకు సంబందించి సుమారు రూ. 2లక్షల 70వేలకు పైగా విలువ చేసే వరిగడ్డి దగ్ధమైయ్యాయి. ఇటీవలే కొల్లి వీరయ్య వరిగడ్డి వామి అగ్ని ప్రమాదానికి గురికావడం సంఘటన విధితమే. ఈ నెల 7వ తేదీ రాత్రి 10గంటల సమయంలో జరిగని అగ్ని ప్రమాదంలో రూ. 1క్ష 25వేలకు పైగా వాటిల్లిన వాటిని సంఘటన మరొక ముందే తిరిగి 14వ తేదీ అదే సమయంలో అప్పారావుకు చెందిన వరిగడ్డి వాము రూ. 80వేలు విలువ చేసేది అగ్ని ప్రమాదానికి ఆహుతి అయింది. బాధజత రైతు మాత్రం పెట్రోల్ పోసి అంటించారని తెలిపారు. దీంతో ఈ గ్రామంలో అగ్ని ప్రమాదాల సంఘటన మిస్టరీగా మారింది. దీనికి సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన అప్పారావు వరిగడ్డి వాము అగ్ని ప్రమాదానికి గురి కావడంతో రూ. 80వేలకు పైగా నష్టం వాటిల్లింది. వరున అగ్ని ప్రమాదాల సంఘటనలను గమనిస్తే బాధిత రైతులు తెలిపిన సమాచారాన్ని పరిశీలిస్తే ఈ అగ్ని ప్రమాదాలకు కొందరు పెట్రోల్ పోసి తగలబడుతున్నట్లుగా రైతులు తెలుపుతున్నారు. వీటికి సంబంధించి పూర్తి స్థాయిలో పోలీసులు విచారణ నిర్వహిస్తే ఈ ఘటనలకు బాధ్యులైన వ్యక్తులకు గుర్తించే అవకాశం ఉంటుంది.





# నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ నాయకులు బత్తుల చంద్రయ్య మృతి

కామేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పండితాపురం గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల చంద్రయ్య శుక్రవారం ఆకస్మికంగా మరణించారు. చంద్రయ్య మేడారం జారతకు వెళ్ళి సమ్మక్క-సారలమ్మను దర్శించుకుని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో గుండెపోటుకు గురై తుది శ్వాసను విడిచారు. కుటుంబ యజమాని మృతితో కుటుంబీకులు బోరున విలపిస్తున్నారు. కాగా చంద్రయ్య అకాల మృతి పట్ల మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీలు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే





సత్తుపల్లి, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త): సత్తుపల్లి పట్టణంలోని ఎంఆర్ గార్డెన్స్‌లో దమ్మపేటకు చెందిన ప్రముఖ వ్యాపారస్తులు బవిరిశెట్టి రాంబాబు, గీతారత్నంల కుమార్తె ప్రణీత, మరియు నాళ్ల మధుసుధన్‌రావు, శ్రీదేవి దంపతుల కుమారుడు విజయ్‌ల వివాహ వేడుక సత్తుపల్లిలో శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యేల వెంట, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి. సత్యనారాయణ, రావు గంగాధరరావు, తదితరులు హాజరైనారు.

**వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే :** పట్టణంలోని ఎంఆర్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన బవిరిశెట్టి, నాళ్లవారి వివాహ వేడుకకు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మరియు మాజీ ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, దమ్మపేట వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ ధార యుగేంధర్‌లు నూతన వధూవులు ప్రణీత, విజయ్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జిన్నా, ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

## వ్యక్తి ఆచూకీ కోసం ఫిర్యాదు

పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 24 - (ప్రభాతవార్త): మండలంలోని పునుకుల గ్రామానికి చెందిన బానోత్ శ్రీను అనే వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటనపై కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు బయటికి వెళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన శ్రీను రాత్రి అయినా ఇంటికి రాలుదే. దీంతో కుటుంబ సభ్యులు బందుమిత్రులు, తెలిసిన వారికి ఫోన్ల ద్వారా ఆచూకీ కోసం గాలించారు. అయినా తెలియపోవడంతో ఎస్సై శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 8712682053, 8712682054 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## మన్విత్‌కు చాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డు

### పిల్లలను ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారు : ఎమ్మెల్యే



సత్తుపల్లి,ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త): సత్తుపల్లి పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో విద్యనభ్యశిస్తున్న బొర్రా మన్విత్‌కు చాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డును ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ శనివారం అందజేశారు. ఇటీవల వేమన శతకంలో పద్యధారణ అవధానం చేసిన బొర్రా మన్విత్‌కు చాంపియన్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డు మన్విత్‌కు లభించింది. శనివారం విశ్వశాంతి విద్యాలయంలో వైజ్ఞానిక ప్రదర్శనను పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే డా రాఘమయి దయానంద్ హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన మోడల్స్ ప్రాజెక్టులను అన్ని స్టాల్స్ తిరిగి విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. అనంతరం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిల్లల్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సాధిస్తారని దీనికి ఉదాహరణ చిన్న వయస్సులోనే బొర్రా మన్విత్ సాధించిన చాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత మధుసూధనరాజు, మాజీ ఎంపిపి చల్లారి వెంకటేశ్వరరావు, పాఠశాల యాజమాన్యం నరుకుళ్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులకు బియ్యాన్ని అందజేసిన ఆర్యవైశ్య సంఘం



సత్తుపల్లి,ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త): సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ ఆయన సతీమణి మంజుల మరియు వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల కో చైర్మన్ రతికంటి సత్యంబాబు ఆయన సతీమణి రామలక్ష్మీలు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వేంసూరు గ్రామంలో వృద్ధాశ్రమానికి సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు ఎ వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ సౌజన్యంతో వృద్ధులకు రూ. 8 వేల విలువ చేసే బియ్యం, కంది పప్పు, వంట నూనె, బట్టలు శనివారం అందజేయడం జరిగింది. మండలంలోని ఆర్యవైశ్య ప్రముఖుల వివాహ వేడుక సందర్భంగా ఇంత మంది వృదులకు సేవ చేసే భాగ్యాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు కల్పించినందుకు ఈ సందర్భంగా ఈ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాల్‌రావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఆదినారాయణ, ఒట్టిపల్లి ఆదినారాయణ, కోశాధికారి పెనగొండ రమేష్,, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్, మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి బొలిశెట్టి శివకుమార్, గుండు ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్య మృతి తీరని లోటు

కామేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త): సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల చంద్రయ్య మృతి తీరని లోటు అని ఎమ్మెల్యే కోరం కనకయ్య,టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు,రాష్ట్ర నాయకులుతేజవత్ బెల్లయ్య నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అన్నారు.శనివారం చంద్రయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.


## షార్ట్ టెండర్ నోటీసు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 14 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలకు మౌళిక వసతులు, వంట సామాగ్రి మొదలగునవి సరఫరా చేయుటకు గుర్తింపు పొందిన రిజిస్టర్డ్ ఏజెన్సీల నుండి టెండర్స్ కోరబడుచున్నవి. ఆసక్తి కలిగిన టెండర్ దారులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం IDOC, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి నుండి తేది: 26.02.2024, 11:00 am నుండి 28/02/2024, 3:00 pm వరకు షెడ్యూల్ పొందవచ్చును. టెండర్ షెడ్యూల్ ధర రూ. 5000/-, జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం వారి పేరున చెల్లుబాటు-యగునట్లు డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించి దరఖాస్తును జతచేసి షెడ్యూల్ పొందవలయును. దరావత్తు సొమ్ము రూ.2,00,000/- చెల్లించ-వలసియుండును. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టాక్స్ లు మినహాయించి చెల్లింపు విడుదల చేయబడును, ఆసక్తి కలిగిన టెండర్ దారులు పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ తేదీ: 28.02.2024 మధ్యాహ్నం 3-00 గంటలలోపు సమర్పించవలయును. టెండర్ బాక్సును తేది: 28.02.2024 సాయంత్రం 4.00 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షంలో కలెక్టర్ గారిచే తెరువబడును. కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, భద్రాద్రి కొత్తగూడెం గారు సంతృప్తి చెందని యెడల టెండర్ రద్దుచేయుటకు మరియు తదితర పూర్తి అధికారాలు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ గారికి కలవు.




## ముదిగొండ రామకృష్ణకు సీపీయం ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



సీపీయం మాజీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు అమరజీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు 8వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ముదిగొండ నాగేశ్వరరావు స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. నాగేశ్వరరావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముదిగొండ చేసిన సేవలను కొనియాడారు. నేడు ఉన్న ప్రతికూల పరిస్థితులలో పార్టీ కార్యకర్తలు నిరంతరం పార్టీ అభివృద్ధి కృషి చేయాలని అదే కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావుకు ఇచ్చే ఘననివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బీ.వెంకటరెడ్డి, వై.వెంకటరామారావు, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, ఎస్.భూపేంద్ర, సీనియర్ నాయకులు ఎం.వీ.ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శులు జీ.రాధా, కాకా రమణ, పుణ్యవతి, ఏ.లక్ష్మీనారాయణ, అజయ్‌కుమార్, కొర్సా రావు, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐఎం బృందం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల తండ్రి కోల్పోయిన శ్రీనివాస్, సంతోష్‌ల కుటుంబాన్ని సీపీఐఎం బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, డీసీసీబీ చైర్మన్ ఎలమంచి రవికుమార్ కుమారులు శ్రీనివాస్ కుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జానయ్య జీవించినంత కాలం పార్టీ నిర్ణయానికి కట్టుబడి క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలతో పాల్గొనే వారని గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలలో ఎటువంటి ఇబ్బందులు జరిగిన పార్టీ మొత్తం ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జానయ్య స్ఫూర్తితో కుటుంబం పార్టీకి ఎప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు. పరామర్శించిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యవర్గ సభ్యుడు ఎర్రంశెట్టి వెంకటరామారావు, బండారు శరత్‌బాబు ఉన్నారు.

## భద్రాచలంలో విద్యార్థి ఆత్మహత్యయత్నం ..?

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ వెనుక గల ఓ ప్రైవేటు కళాశాలలో 16 సంవత్సరాలు కలిగిన ఒక విద్యార్థి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. విద్యార్థి ఆత్మహత్యయత్నానికి పాల్పడడంతో గమనించిన కొందరు అతనిని కళాశాలకు దగ్గరలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. విద్యార్థి స్పృహలోకి రాకపోవడంతో ఆత్మహత్యయత్నానికి గల కారణాలు వెలుగులోకి రాలేదు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని తెలిసింది. ఈ విషయానికి సంబంధించి స్థానిక ఎస్సై విజయలక్ష్మిను ప్రభాతవార్త వివరణ కోరగా .. ఇందుకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదు పోలీసు స్టేషన్‌కు రాలేదని తెలిపారు. అయితే ప్రేమ వ్యవహారమే ఈ విద్యార్థి ఆత్మహత్యయత్నానికి కారణమై ఉండవచ్చునని ప్రచారంలో ఉంది.

# పొదెం వీరన్నకు ఎమ్మెల్యే ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించాలి

### -మోకాళ్ళపై భద్రాద్రి రామయ్య పూజలు చేసిన తరుణ్‌మిత్ర

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

నిజాయతీకి నిలువెత్తు రూపం, రాజ్యాంగ విధేయుడు అయిన మాజీ భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తురుణ్‌మిత్ర, కాంగ్రెస్ కార్యకర్తలు మోకాళ్ళపై భద్రాద్రి రామయ్య దేవస్థానం మెట్లు ఎక్కి, దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తరుణ్‌మిత్ర మాట్లాడుతూ .. ఎన్నో అవమానాలకు, అవహేళనలకు, ఎన్నో కష్టాలకు అధికార బీఆర్ఎస్ పార్టీ గురిచేసినా అన్నింటిని భరిస్తూ ఎన్నో ఆశలు చూపినా, రూ.50కోట్లు ఇచ్చి మంత్రిగా చేస్తామని చెప్పినా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా, అమ్ముడు పోని ఎమ్మెల్యేగా నిలిచిన నాయకుడు పొదెం వీరయ్య అని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచాడని, భద్రాద్రికొత్తగూడెం డీసీసీగా బాధ్యతలు చేపట్టిన



తరువాత జిల్లాలోని కాంగ్రెస్ నాయకులకు పెద్దగా అండగా నిలిచిన ఘనత పొదెం వీరయ్యకు దక్కుతుందని వ్యాఖ్యానించారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడిన నిజాయతీ విడువని నాయకుడు అని, అనునిత్యం బీఆర్ఎస్ పార్టీపై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు అని కొనియాడారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేకు దక్కాల్సిన ప్రోటోకాల్ ఇవ్వకుండా అవమానపరిచినా సరే వాటన్నింటిని భరిస్తూ కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉంది, కనుక కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడడమే నా ధ్యేయంగా నిలిచారని అన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన వీరయ్య లాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలో తీసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని, కనుక కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి సాక్షిగా కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి పట్టుమని నెల రోజులు కూడా కాంగ్రెస్ పార్టీలో లేకుండా టిక్కెట్ వస్తుందో రాదో అని, బీఆర్ఎస్ పార్టీలో వెంటనే చేరిన స్థానిక భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే నికార్సైన కాంగ్రెస్ నాయకులను ఖూనీ చేయడంతో సమానం అని పేర్కొన్నారు. అనంతరం పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు అడబాల వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కార్యదర్శి సరిత, పిలకా వెంకటరమణారెడ్డి, యువజన నాయకుడు మణి, మహిళా నాయకురాలు జయ, లక్ష్మి, శంకర్, భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులపై ఢిల్లీలో కాల్పులు జరిగిన మోడీ ప్రభుత్వ విధానాలను ఖండించండి

### -ఏఐకేఎంఎస్-ఎఫ్‌టీయూ నల్లజెండాలతో నిరసన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




రైతులకు కనీసం మద్దతు ధర అడిగినందుకు కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ హర్యానా, పంజాబ్ రైతులు ఛలో ఢిల్లీ వెళ్తుంటే బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు లేకుండా రైతులపై కాల్పులు జరగడం వలన శుభకరణ్‌సింగ్ అనే 24 ఏండ్ల యువకుడు మరణించాడని, కాల్పులను నిరసిస్తూ రైతులపై నరేంద్రమోడీ ప్రభుత్వ దమన కాండను విరమించుకోవాలని కోరుతూ ఎస్‌కేఎం విప్లవ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బూర్గంపహాడ్ మండల లక్ష్మీపురంలో ఏఐకేఎంస్ - ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కోశాదికారి జక్కుల రాంబాబు, ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా నాయకులు వై.ఎస్.రెడ్డిలు మాట్లాడుతూ .. గతంలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో సంవత్సరంన్నర కాలంగా ఢిల్లీ కేంద్రంగా అనేక ఉద్యమాలు చేసి రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తిప్పి కొట్టగలిగారని, కానీ బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను తెరమీదకు తీసుకువచ్చి రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా, వ్యవసాయంగాన్ని మొత్తం కార్పొరేట్ చేయడం కోసం, రైతులకు నష్టం చేసే విదంగా చట్టాలను తీసుకొస్తుందని వాటిని వ్యతిరేకిస్తూ ఢిల్లీ వస్తున్న రైతులపై నరేంద్రమోడీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరపడం వలన 160 మందికి పైగా రైతులు గాయపడ్డారని ఒకరు మరణించారని వారన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించారని, మృతుడు శుభకరణ్‌సింగ్ కుటుంబానికి రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, రైతుల మీద ప్రయోగిస్తున్న సైన్యాన్ని వెనక్కి పంపాలని, రైతులతో ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బర్లా రామకృష్ణ, రాము, మధు, వినోద్, రాములు, రమేష్, తరుణ్, పవన్, సుక్కయ్య, శ్రీనివాస్, మల్లయ్యలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్ నియామకం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి కేశగాని శ్రీనివాస్‌గౌడ్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ నియమించారు. నియామక పత్రాన్ని శనివారం పార్టీ కార్యాలయంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తన మీద నమ్మకంతో తనకు పదవి అప్పగించిన జిల్లా అధ్యక్షుడికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



శనివారం దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కన ప్రభుత్వ స్థలాన్ని ఒక గిరిజనేతరుడు 1/70 చట్టానికి విరుద్ధంగా ఇంటి నిర్మాణం కొరకు ఆ ప్రభుత్వ స్థలంలో రేకుల షెడ్డూ మట్టి ఇసుక తోలించడం జరిగిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర అన్నారు. అట్టి ప్రభుత్వ స్థలంపై స్థానిక రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టాలని, త్వరలోనే అట్టి అక్రమనకు గురైన ప్రభుత్వ స్థలానికి సంబంధించిన ఆధారాలతో మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు ఇస్తామని పేర్కొన్నారు. లేని పక్షాన ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని, అలాగే మండలంలోని బుర్ర వేముల గ్రామ ప్రాంతంలో కొందరు గిరిజనేతులు ఏజెన్సీ భూములు విచ్చలవిడిగా ఏజెన్సీ చట్టాలను దిక్కరించి విక్రయ చేస్తున్నారని, ఆదివాసులకు ఇవ్వని అనుమతులు గిరిజనేతలరులకి ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. అధికారులు అట్టి అక్రమ వాటిపై చర్యలు తీసుకోండా నిమ్మకు నిరేత్తినట్టు వ్యవహరిస్తున్నారని, తక్షణమే అట్టి వాటిపై విచారణ జరిపి టిఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ కార్యదర్శి కోరం మురళి, వాగే వెంకటేష్, తాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయాలి

అశ్వాపురం,ఫిబ్రవరి24,ప్రభాతవార్త.

భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటి ఆదేశానుసారం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డి పిలుపుమేరకు ఈ నెల20 నుండి నిర్వహిస్తున్న విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు క్రమశిక్షణా సంఘం చైర్మన్ కాకతీయ క్లస్టర్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మణుగూరులో యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అశ్వాపురంలో పార్టీశ్రేణులతో మాట్లాడుతూ యాత్రకు ముఖ్య అతిధిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.దేశప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం సుభిక్షంగా ఆర్థికంగా ఎంతో పురోభివృద్ధి సాధించిందని వచ్చే పార్లమెంటు ఎన్నికలలో మోడీ మూడోసారి ప్రధానిగా గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షులు జాడీ దేవేంద్ర వరప్రసాద్ నియోజకవర్గ నాయకులు పొడియం బాలరాజు మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు మండల కార్యదర్శి కోలా భాస్కర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్‌రెడ్డి కల్లూరి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి గారు.. మా మొర ఆలకించండి




### శిథిలావస్థలో చిన్న బీరవల్లి వాగు బ్రిడ్జి

*బోనకల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామ పంచాయతీలో చిన్నబీరవల్లి టు ఆర్అండ్‌బి రోడ్డు వరకు మధ్యలో గ్రామ సమీపంలో పెద్దవాగు ఉంది. దానిలో వర్షాకాలంలో కారు ప్రయాణిస్తూ వరద ఉధృతికి కొట్టుకుని పోయింది. వర్షాకాల సమయంలో ప్రజలు తమ వ్యవసాయ పనుల నిమిత్తం అవతలికి పోవాలంటే చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. అంతేకాకుండా ఆ వాగులో బ్రిడ్జి పురాతన కాలంలో ఒక చిన్నది ఏర్పాటు చేశారు. కాని వర్షాకాలంలో దానిపై ఐదు అడుగుల ఎత్తు మేరకు నీరు పారుతుంది. వర్షాకాలంలో అనేక రోజులు పంట పొలాలకు దగ్గరకు పోవడానికి కూడా రైతులకు అవకాశం లేకుండా ఉంది. అంతేకాకుండా పశువులు అవతలికి పోవాలన్నా చాలా ఇబ్బందికరంగా ఉంది. సాధారణంగా రోడ్డు దిగువ నుంచి బ్రిడ్జిపైకి ఉంటుంది కాని ఇక్కడ రోడ్డు లెవల్ కంటే బ్రిడ్జి మూడు అడుగుల లోతులో ఉంది. ఈ బ్రిడ్జి ఎత్తు లేకపోవడం వల్ల వాగు పరిసర ప్రాంతాల్లో అనేక పొలాలు మునిగి పంట నష్టం జరుగుతుంది. బ్రిడ్జి లెవల్ పైగా ఉన్నట్టయితే నీళ్లు మునక వేయదు వచ్చిన నీరు వచ్చినట్టు పోతుంది. ఇప్పటి వరకు ఏ అధికారి కుడా దీనిని పట్టించుకోడం లేదు. దీనిపై రోడ్లు భవనాల శాఖ స్పందించి వెంటనే అంచనా వేసి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాలని

చిన్నబీరవల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. తమ చిరకాల వాంఛను భట్టి విక్రమార్క తప్పకుండా తీరుస్తారని ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న బీరవల్లి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గతం బాలరాజు, చంద్ర వెంకటరావు, బూసి శివాజీ, మర్సకట్ల సంజీవరావు, బుద్ద భూపాల్, సోమ శాంతయ్య, ఖమ్మంపాటి యోహాన్, కోటపర్తి సతీష్, తెలగపల్లి వీరయ్య, దిరిపురపు సత్యం, దొంతిబోయిన కొండ, జడ లక్ష్మయ్య, లింగాల అంజి, తోటమాల రవి, గుజ్జు సురేష్, పిల్లి బాలస్వామి, పేరబత్తిని వినయ్, మాచిపోయిన సైదులు, ముళ్లపాటి రాము, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



*బోనకల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు అన్నారు. టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో తాత్సారం తగదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ డిఏలు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులు మంజూరు చేయాలని, ప్రమోషన్, బదిలీలు చేపట్టాలని, ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని అన్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు నియామకాల కంటే ముందు ప్రమోషన్, బదిలీలు చేపట్టాలని, 317 జిఓ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, జెజిబివి ఉపాధ్యాయులకు వేతనాలు ప్రతినెలా మొదటి తేదీని చెల్లించాలని, మినిమం బేసిక్ పే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సుధాబాబు, మండలాధ్యక్షులు బి.ప్రీతమ్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు పి.గోపాల్‌రావు, బి.సౌభాగ్యలక్ష్మి, కోశాధికారి కె.రమేష్, పి.పుల్లారావు, చంద్రప్రసాద్, చిన్న రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



*మధిరరూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఇల్లూరు, మహదేవపురం, బయ్యారం గ్రామాల్లో డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణాలకు శనివారం ఎంపీపీ మెండెం లలిత శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు వంశీకృష్ణ, చిలివేరు బుచ్చిరామయ్య, అద్దంకి రవికుమార్, ఆదూరి శ్రీనివాస్, సూర్యదేవర కోటేశ్వరరావు, ఇల్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు పత్తేపురపు సంగయ్య, అద్దంకి పూర్ణయ్య, కోటా చంటి, కోటా రామారావు, బలరాం, నల్లపు ప్రసాద్, వరదబోయిన మురళీ, కల్యాణ్, కంభంపాటి వెంకటేశ్వర్లు, బయ్యారం మాజీ సర్పంచ్ ప్రకాశమ్మ, ఎంపీటీసీ జయరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కల్యాణ్, ఫృద్వీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌కు ఆర్థికసాయం



*మధిరరూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:*

అనారోగ్యంతో బాధపడుతున్న మధిర ఆర్టీసీ డ్రైవర్ పి.పుల్లారావుకు శనివారం ఈయూ నాయకులు ఉడతాభక్తిగా కొంత ఆర్థికసహాయాన్ని అందజేశారు. అనారోగ్యానికి గురైన పుల్లారావుకు వేతనం రాక ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఆర్థికసహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మినేని రామారావు, ఆర్టీసీ డ్రైవర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం







*మధిరరూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:*

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని భార్గవి ఎడ్యుకేషనల్ సొసైటీ పౌండర్ యరమల రామలింగారెడ్డి, మునిసిపల్ వైస్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి అన్నారు. శనివారం భరత్ ఈటెక్నో స్కూల్ పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని స్థానిక వాసవీ ఆర్యవైశ్య కల్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంగా ఉన్న మధిరలో ఈ ప్రాంత విద్యార్థులకు మూడు దశాబ్ధాలుగా విద్యాబోధన చేస్తూ నిష్ణాత్తులైన మానవ వనరులుగా తీర్చిదిదినద ప్రపంచ నలుమూలల్లో వివిధ హోదాల్లో స్థిరపడి ఈ ప్రాంత ప్రాభావాన్ని, గౌరవాన్ని విద్యార్థులు చాటారని కొనియాడారు. ప్రతి విద్యార్థికి విద్యతోపాటు తనలో ఉన్న ప్రతిభను వివిధ అంశాలపై ఉన్న కౌసల్యాన్ని వెలికితీసి లక్ష్యాన్ని ఎంచుకొని ఆశయ సాధన దిశగా సామాజిక దృక్పథం, సంస్కృతి సాంప్రదాయాలను అందించేందుకు విద్యాసంస్థలు నిర్వహిస్తున్న పాత్ర అనిర్వచనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఎల్‌కేజీ నుంచి పదోతరగతి వరకు ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శీలం వెంకటరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కురువెళ్ల కృష్ణ, ప్రిన్సిపాల్స్ జింకల కోటేశ్వరరావు, కటికల రవీందర్‌రెడ్డి, ఉమ, స్రవంతి, పాషా, డ్యాన్స్ మాస్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం



*బోనకల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మండలంలోని తూటికుంట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి తాళ్లూరి గోపికి అగ్నిమాపక దళంలో పోలీసుగా పదోన్నతి వచ్చి వెళ్లుతున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన శనివారం సన్మాన కార్యక్రమం జరిగింది. నాయకులు మాట్లాడుతూ తాళ్లూరు గోపి పార్టీలకతీతంగా అందరికీ సమ న్యాయం చేశాడని, వివాద రహితుడని ప్రజలు గ్రామ పంచాయతీకి ఏ సమస్యపై వచ్చినా వెంటనే స్పందించి వారికి పని చేసి పెట్టేవాడని అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నోముల వెంకట నర్సమ్మ, పాపినేని రామనర్సయ్య, మాజీ ఎంపిపి తుల్లూరి రమేష్, రైతు సంఘం నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు పాపినేని రమేష్, పాపినేని అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి లక్ష్మి నర్సయ్య, టిఆర్ఎస్ నాయకులు కంచర్ల అచ్చయ్య, టిడిపి నాయకులు తుళ్లూరు కొండలరావు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొని గోపిని అభినందించారు.

# 2008 డీఎస్సీలో ఎంపికైన బీఈడీ అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: 2008 డీఎస్సీలో ఎంపికైన బీఈడీ అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని టీటీఎఫ్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు బానోత్ రాములు నాయక్ డిమాండ్ చేశారు. మొతనతం 1200 మంది అభ్యర్థులను తక్షణమే నియామక ఉత్తర్వులు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి టీటీఎఫ్ తరపున కోరారు. 2008 సంవత్సరంలో డీఎస్సీ నోటిఫికేషన్ నియమ నిబంధనల ప్రకారం మెరిట్ సాధించారని, నియామక ఉత్తర్వులు కోసం వేచి ఉన్న సందర్భంగాలో ఎస్జీటీ పోస్టుల్లో రిజర్వేషన్ బీఈడీ అభ్యర్థులకు 30 శాతం అని, 2009 జనవరి 29న జీవోనంబర్ 28 తీసుకొచ్చి 2008 డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకారం మెరిట్ సాధించిన ఉమ్మడి ఏపీలోని 3500 బీఈడీ అభ్యర్థుల జీవితాలను ఈ జీవో అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ న్యాయం కోసం గత 15 ఏళ్లగా పోరాటం చేస్తూనే ఉన్నారని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 15 సంవత్సరాల నుంచి 1200 మంది అభ్యర్థులు ఒకవైపు న్యాయస్థానంలో పోరాటం చేసూనత మరోవైపు ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, రాసానతరోకో, నిరాహార దీక్షలు చేసినా గత ప్రభుత్వం హామీలకే పరిమితం అయింది తప్ప న్యాయం చేయలేదని అన్నారు. క్యాబినేట్ సబ్ కమిటీ కూడా బీఈడీ, డీఈడీ అభ్యర్థులకు కామన్ మెరిట్ ప్రకారమే పోస్టింగ్ ఇవ్వాలని తీర్మానించిందని, ఈ నిర్ణయాన్ని అనుసరించి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2010 జూన్ 21న జీవో నంబర్ 27ను విడుదల చేస్తూ అందరికీ కామన్ మెరిట్ ప్రకారమే పోస్టింగ్‌లు ఇవ్వాలని సూచించిందని, జీవోనంబర్ 27 ప్రకారమే పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని గౌరవ సుప్రీంకోర్టు 2013 జూలై 15న రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించిందని అన్నారు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి న్యాయస్థానం తీర్పును అనుసరించి 2008 డీఎస్సీలో మెరిట్ సాధించిన సుమారు 1200 మంది బీఈడీ అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

------------------




## ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిగా గుత్తుల సత్యనారాయణ



కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: జిల్లా ఐఎన్టీయూసీ అదనపు జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుత్తుల సత్యనారాయణను జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎస్‌కే జలీల్ నియమించడం జరిగిందని, గుత్తుల సత్యనారాయణ కార్మిక నాయకుడిగా విశేష అనుభవం, కార్మికులతో సత్సంబంధాలు ఉండటం జరిగిందని, వారి సేవలను జిల్లాలో అసంఘటిత కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు అవుట్ సోర్సింగ్ వర్కర్స్‌ను ఐఎన్‌టీయూసీ పతాకం కింద సంఘటిత పర్చేందుకు జిల్లా ఐఎన్టీయూసిని బలోపేతం చేసేందుకు వినియోగించుకోవడం జరిగిందని, జిల్లా ఐఎన్‌టీయూసీ, రాష్ట్ర, కేంద్ర నాయకత్వ సూచనల మేరకు కార్మిక ఉద్యమాలను బలోపేతం చేసేందుకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణను ప్రతిఘటిస్తూ, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ, కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు గుత్తుల సత్యనారాయణ సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు జలీల్, ప్రధాన కార్యదర్శి త్యాగరాజన్‌లు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలీల్, త్యాగరాజన్‌తో పాటు పీతాంబరం రావు, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, మధుసూధన్‌రావు, చిన్ని, శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కన్నతల్లిపై కర్కశత్వం కొడుకు కోడలిపై కేసు నమోదు

చుంచుపల్లి, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: కన్నతల్లిని పోషించకుండా ఇంటి నుంచి గెంటివేసిన కొడుకు కోడలిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినర సంఘటన చుంచుపల్లి మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం రాంనగర్‌కు చెందిన ఊట్ల వెంకటరమణమ్మ తన కొడుకు ఊట్ల రవిశంకర్ పోషించడం లేదని సీనియర్ సిటిజన్, కొత్తగూడెం కోర్టును ఫిర్యాదురాలు ఆశ్రయించగా తన ఇంట్లో ఉండేందుకు 2022 సంవత్సరంలో తీర్పు ఇచ్చింది. కాగా అప్పటి నుంచి ఇప్పటి వరకు కన్న కొడుకు, కోడలు ఊట్ల రవిశంకర్, వెంకటనాగలక్ష్మీలు తనను ఇంట్లోకి రానివ్వకుండా వేదింపులకు గురి చేస్తున్నారని తల్లి వెంకటరమణమ్మ చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్ నిమిత్తం భద్రాచలం జైలుకు పంపినట్లు చుంచుపల్లి పోలీసులు తెలిపారు.

## పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి



జూలూరుపాడు, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న రైతులపై కాల్పులు జరిపిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దేశవ్యాప్తంగా రైతులకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులకు ఇబ్బందికరంగా ఉన్న మూడు నల్ల చట్టాలు రద్దు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో చింతా స్వరాజరావు, రోశయ్య, నాగుల్‌మీరా, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, నిమ్మటూరి లక్ష్మయ్య, కిలారు నరేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, నరసింహారావు, సురేష్‌లు పాల్గొన్నారు.

## సాయిఎక్సలెంట్ పాఠశాలలో మండలస్థాయి సైన్స్‌ఫేర్

జూలూరుపాడు, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీన స్థానిక సాయిఎక్సలెంట్ పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఫేర్ నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఎకనమిక్ డైరెక్టర్ మోహన్ శనివారం తెలిపారు. ఈ నెల 28వ తేదీన వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అలాగే ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని ఈ సైన్స్‌ఫేర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశ్త్రోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన ఘనత రామన్‌కు దక్కుతుందని అన్నారు. ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం దేశ ప్రజలకు గర్వకారణమని అన్నారు.

27వ తేదీలోపు విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.తిరుపతిరావు, మణిదీప్‌లు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో విజయాలు సొంతం



కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: క్రికెట్ పోటీల్లో 11 మంది సభ్యులు సమిష్టి కృషితో పోటీ పడినప్పుడు మాత్రమే అవతల జట్టును ఓడించగలుగుతారని సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు వీరబాబు అన్నారు. సాధన మైదానంలో రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రవీణ్ మెమోరియల్ క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఇరుజట్ల కెప్టెన్ల సమయంలో టాస్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిబ కలిగిన వారిని వెలికితీసి పట్టుకొని మరీ మంచి అవకాశాలు కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. క్రీడల్లో రాణించాలంటే నిరంతరం సాధన అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడు యెర్రా కామేష్, 5వ వార్డు కౌన్సిలర్ తలుగు అనీల్, మట్టపర్తి రమేష్, బండి విజయ్‌భాస్కర్‌లు పాల్గొన్నారు.

## అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయండి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి
### - జాతీయ లోక్ అదాలత్‌పై పోలీసు అధికారులతో సమీక్ష




కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: మార్చి 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని శనివారం జిల్లా కోర్టు హాల్‌లో పోలీస్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు . ఈ పిటి కేసుల వివరాలు ఠాణాల వారీగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈసారి జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులను పరిస్కరించడం ద్వాఆర జిల్లాను ఉన్నతస్థానంలో తీసుకురావడం కోసం పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయిశ్రీ, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, పీపీ విజయ్‌కుమార్, ఏపీపీలు విశ్వశాంతి, లావణ్య, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, పోలీసు అధికారులు, లైజన్ ఆఫీసర్ వీరబాబు, హరగోపాల్, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఎస్‌బీఐ లక్ష్యం

### - సీఎస్ఆర్ నిధులతో మహిళలకు కుట్టుమిషన్లు, దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ




కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఎస్‌బీఐ లక్ష్యం అని, సీఎసనఆర్ నిధులతో మహిళలకు కుట్టుమిషన్లు, వికలాంగులకు వీల్‌చైర్లు అందించడం అభినందనీయమని స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ అన్నారు. కొత్తగూడెం ఎస్‌బీఐ రీజినల్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. కొత్తగా గిరిజన ప్రాంతాల్లో నివసించే వారికి ఎస్‌బీఐ బంపర్ ఆఫర్ ఇచ్చిందని, హౌసింగ్‌లోన్ కావాలనుకునే వారికి రూ.30 లక్షల వరకు పెంచారని, పర్సనల్ లోన్స్ కావాలని అనుకుంటే వారికి గంటలోపే లోన్ చేసి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేక్‌చంద్రజేశ్వల్, రీజినల్ మేనేజర్ శ్రీనివాస రామారావు, విద్యానగర్ కాలనీ ఎస్‌బీఐ మేనేజర్ బదావత్ జగన్, జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## సంతానవేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

జూలూరుపాడు, - ప్రభాతవార్త: మండల పరిధిలోని కాకర్ల గ్రామంలోని పాలగుట్టపై వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సహిత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను అంగరంగ వైభవంగా ఆచరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. ఈ కార్యక్రమంలో హిందూ పరిరక్షణ సమితి ప్రచార కార్యకర్త రామకృష్ణారెడ్డి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.








## ఆరోగ్యమే మహాభాగ్యం...

- నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న కిడ్స్ మాస్టర్‌చెఫ్ కార్యక్రమం



పాల్వంచ, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: స్థానిక నెహ్రూ నగర్‌లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాస్టర్ చెఫ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. నారాయణ పాఠశాల హెచ్ఎం పూరేటి నరసింహా రావు ఆధ్వర్యంలో పాల్వంచ ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు స్వయంగా వారు చేసిన వంటలతో స్టాల్స్ ఏర్పాటు చేసి విచ్చేసి అతిథులకు రుచి చూపిస్తూ చిన్నారులకు రుచికరమైన వంటకాలు సిద్ధం చేస్తేనే వారు ఇష్టంగా తింటారని, ఎదిగే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యానికి దోహదపడే పదార్థాలతో నోరూరించే విధంగా తయారు చేసిన వాటిని ప్రదర్శిస్తూ వాటిలో ఉండే పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఖమ్మం జోన్ ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ, హెచ్ఎం పూరేటి నరసింహారావు, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ఏడీ రామకృష్ణ, ఉపాధ్యాయులు ఆమని, మాధవీ, శ్రావణి, అనూష, పీఈటీ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.



## రైతులపై కాల్పులు జరిపిన మోడీ ప్రభుత్వ విధానాలను ఖండించండి

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:




గిట్టుబాటు ధర అడిగినందుకు రైతులపై ఢిల్లీలో కాల్పులు జరిపిన నరేంద్రమోడీ ప్రభుత్వ విధానాలను ఖండించాలని, కాల్పుల్లో మరణించిన శుభకరణ్ సింగ్‌కు ఇఫ్టూ నాయకులు నివాళులర్పించారు. బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నల్లజెండాలతో నిరసన తెలిపారు. రైతులకు కనీసం మద్దతు ధర అడిగినందుకు కార్మిక హక్కులను కాలరాసి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ హర్యానా పంజాబ్ రైతులు ఛలో ఢిల్లీ వెళ్తుంటే దాడులు చేయడం సరికాదని, కాల్పుల వల్ల 24 ఏళ్ల శుభకరణ్‌సింగ్ అనే యువకుడు మరణించాడని, కాల్పులను నిరసిస్తూ రైతులపై మోడీ ప్రభుత్వ దమనకాండను విరమించుకోవాలని కోరుతూ విప్లవ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఈ రోజు పాల్వంచలోని నటరాజ్ సెంటర్‌లో నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, మోత్కూరి మల్లికార్జున్‌రావు, రాము, మధు, వినోద్, రాములు, రమేష్, తరుణ్, పవన్, సుక్కయ్య, శ్రీనివాస్, మల్లయ్యలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయంలో ఛండీహోమం



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: మండలంలోని జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి దేవాలయంలో యాగశాలలో శనివారం చండీహోమం నిర్వహించారు. హోమ పూజల్లో ఉమ్మడి జిల్లా కేంద్ర మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేస్తుశారు. అమ్మవారి ఊరేగింపు పల్లకిని కొత్వాల మోశారు. యాగశాల లో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈకార్యక్ర మం లో ఈవో రజనీకుమారి, ఆలయ చైర్మన్ మహిపతి రామలింగం, డైరెక్టర్లు సందుపట్ల శ్రీనివాసరెడ్డి, చింతా నాగరాజు, సంకా వెంకటరా మారావు, గంధం వెంగళరావు, బాదర్ల జోషి, గంధం నరసింహారావులు పాల్గొన్నారు.

## సభలను జయప్రదం చేయాలని ప్రచారం

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:



వచ్చేనెల 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే సభలను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్, ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను పంచి పాల్వంచలో నాయకులు ప్రచారం చేశారు. నిమ్మల రాంబాబు ఆధ్వర్యంలో ఈ బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ మండలంలోని రేగులగూడెం, తుమ్మలగూడెం, ఉల్వనూరు, బంజర, మొండికట్ట, యానంబైలు, కిన్నెరసాని, కోడిపుంజుల వాగు, పునుకుల తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా తిరుకల్యాణ మహోత్సవం



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: పాత పాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్స వం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో గురువారం నుంచి వార్షిక బ్రహ్మోత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవరోజు స్వామివారి కల్యాణంతో పాటు సుప్రాతం, ఆరాధన, చతుస్థానార్చన, ఆవహిత దేవత హోమములు, అన్నదానం, స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి విమలారాణి దంపతులు పాల్గొనగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎన్. రజనీకుమారి, నిర్వాహకులు కొత్వాల సత్యనారాయణ, కిలారు సుజాత, పుష్పాల వెంకటేశ్వర్లు, మోరా లక్ష్మీరాజు, హరి సత్యనారాయణ, గంధమల్ల రాజయ్య, లోగాని రాంబాబు, వెలువెంటి సుబ్రహ్మణ్యం, ముత్యాల కోటేశ్వరరావు, పాశం నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2న అక్రమ ఇసుకకు బహిరంగ వేలం

ములకలపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : 2023 నవంబర్‌లో మండల పరిధిలోని ఆనందపురంలో ఆర్‌ఐ అక్రమంగా నిల్వ ఉంచిన 15 ట్రాక్టర్ల 37 క్యూబిక్ మీటర్ల ఇసుకను గుర్తించి సీజ్ చేసి అక్కడే నిల్వచేశారు. ఈ అక్రమ ఇసుకను మార్చి 2వతేదీన సాయంత్రం 2 గంటలకు ఆనందపురంలో బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తహశీల్దార్ పుల్లారావు శనివారం తెలిపారు. ఇసుక వేలంలో ఆసక్తి కలిగిన పాటదారులు పాల్గొని నరుకు ఎలా ఉంది...అదేవిధంగా ఆ ప్రదేశంలోనే అప్పగించడం జరుగుతుందని తెలిపారు. పాటదారులు సొంత ఖర్చుతో రవాణా చేసుకోవాలని, వేలంలో గెలిచిన వారు సొమ్మును చలానా ద్వారా చెల్లించాలని, సరైన ధర రాకపోయినా, ఏ ఇతర కారణాలతో వేలం రద్దుచేసే అధికారం అధికారులకు ఉంటుందని తెలిపారు. వేలంలో పాడి మొత్తం సొమ్ము చెల్లించకపోతే తిరిగి వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నిబంధనలను ఖచ్చితంగా పాటదారులు పాటించాలన్నారు.

## విజయసంకల్ప యాత్రను జయప్రదం చేయండి



పాల్వంచ, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: బీజేపీ ఆధ్వర్యంలో జరిగే విజయసంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పాల్వంచలోని శ్రీనగర్‌కాలనీలో శనివారం జరిగిన బీజేపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం విజయసంకల్ప యాత్ర భద్రాచలంలో మొదలు అవుతుందని, తర్వాత సారపాక, ఇరవెండి నుంచి అశ్వాపురం మీదుగా మణుగూరు చేరుతుందని, అనంతరం భోజన విరామం తర్వాత మరలా లక్ష్మీపురం, బంజరలో రోడ్‌షో తర్వాత సాయంత్రం పాల్వంచ చేరుతుందన్నారు. ఈ విజయ సంకల్ప యాత్రను బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆశీర్వదించాలని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో మోడీ దేశాన్ని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతంగా తీరినదిద్దారని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అందించి పల్లెల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి చేసిన ఘనత మోదీకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాపాక రమేష్, గంధం ప్రసాద్ గౌడ్, కటికల రంజిత్, ధరావత్ నరేష్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా ఛండీహోమం



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త: మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఛండీహోమం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారికి ఉత్సవ విగ్రహాలను దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చి మండపారాధన, గణపతి పూజలు, జరిపి అనంతరం ఛండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 19 మంది దంపతులు పాల్గొని రూ.2516 రుసుము చెల్లించి ఛండీహోమంలో పాల్గొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# నెరవేరనున్న దశాబ్దాల గిరిజన వాసుల కల





## -శరవేగంగా ముత్యాలంపాడు వంతెన పనులు

## -రెండు పంచాయతీలు...ఆరు గ్రామాలకు తప్పిన వెతలు

**ములకలపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

వంతెన రావాలన్న గిరిజన వాసుల దశాబ్ధాల కల నెరవేరనుంది. ఏజెన్సీ మండలమైన ములకలపల్లికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముత్యాలంపాడు వద్ద వంతెన పనులు జరుగుతుండటంతో రెండు పంచాయతీలు...ఆరు గ్రామాల గిరిజన ప్రజల వెతలు తీరనున్నాయి. ఎన్నో దశాబ్ధాలుగా గిరిజన ప్రజలు ముత్యాలంపాడు వద్ద వంతెన లేకపోవడంతో వర్షాకాలం వస్తే వారి బాధలు వర్ణణాతీతం. వర్షాకాలం సమయంలో వంతెన లేకపోవడంతో వాగు ఉప్పొంగి ప్రవహించి కనీసం వారం రోజుల పాటు గ్రామాలకు, మండలకేంద్రానికి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయేవి. అత్యవసర సమయం అయితే ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఉండేవి. ప్రాణాపాయ స్థితిలో వర్షాకాలంలో మండల కేంద్రానికి, ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే వాగు దాటే పరిస్థితి అసలే ఉండదు. ఏంజరిగినా అలాగే వదిలేయాల్సిన దాఖలాలూ లేకపోలేదు. ముత్యాలంపాడు, రాచన్నగూడెం పంచాయతీల్లో కొత్త జిన్నెలగూడెం, రాచన్నపేట, రాచన్నగూడెం, మోటుగూడెం, పాతమోటుగూడెం, పాత జిన్నెలగూడెం తదితర గ్రామాల ప్రజలు దశాబ్ధాలుగా ఇక్కడ వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముత్యాలంపాడు, రాచన్నగూడెం పంచాయతీ ప్రజల ఇబ్బందులను గుర్తించి వంతెన నిర్మాణానికి ఎస్‌డీఎస్‌టీఎఫ్ నిధులు రూ.5.25కోట్లతో గత ఏడాది అక్టోబర్ 5న శంకుస్థాపన సైతం చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో తాజాగా ముత్యాలంపాడు వంతెన నిర్మాణానికి శరవేగంగా పనులు ప్రారంభమయ్యాయి.

### ఆనందంలో గిరిజన గ్రామాల ప్రజలు...

దశాబ్ధాల కల నేరవేరనుండటంతో రెండు పంచాయతీల్లో ఆరు గ్రామాల గిరిజన ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముత్యాలంపాడులో వంతెన నిర్మాణం పూర్తయితే రవాణాసౌకర్యం మెరుగుపడటంతో పాటు విద్య, వైద్యం విషయంలో ఈ గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా వర్షాకాలం సమయంలో ఇక్కడ వంతెన లేకపోవడంతో ఈ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి పనుల నిమిత్తం వెళ్లాలన్నా, ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వెళ్లాలన్నా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. ఈ నిర్మాణం పూర్తయితే ఆ వెతలు తప్పుతాయి. గిరిజన వాసుల ఏళ్ల కల నెరవేరుతుంది.

### కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే బ్రిడ్జి

### నిర్మాణానికి శ్రీకారం : కుంజా నాగమణి, తాజా మాజీ సర్పంచ్, ముత్యాలంపాడు



గత తెలంగాణ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో అశ్వారావుపేట ఎమ్మెల్యేగా ఉన్న మెచ్చా నాగేశ్వరరావు ముత్యాలంపాడు, రాచన్నగూడెం పంచాయతీల్లో ఎన్నో ఏళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్ వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి గత ఏడాది అక్టోబర్ 5న శంకుస్థాపన సైతం చేపట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముత్యాలంపాడు వంతెన నిర్మాణ పనులు చేపట్టడంతో ఈ ప్రాంత గిరిజనుల దశాబ్ధాల కల నెరవేరనుండటం ఎంతో ఆనందాన్ని కలిగించింది. త్వరలోనే వంతెన నిర్మాణం పూర్తి చేసుకుంటే రాబోయే వర్షాకాలంలో బాహ్య ప్రపంచంతో సంబంధాలు మెరుగుపర్చుకుంటాం. రవాణా సౌకర్యం, విద్య, వైద్యం తదితర సదుపాయాలు కలుగుతాయి.



## వాహనాల నిర్వహణకు టెండర్లు ఆహ్వానం

### -మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వాహనాల నిర్వహణకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ నందు నిర్వహణ కొరకు నాన్ ఏసీ 4డబ్ల్యూడీన 1 టన్ కెపాసిటీ 4 + 1 సిట్టింగ్ బీఎస్-సిక్స్ పికప్ వ్యాన్ కొరకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఈ నెల 26 తేదీ సాయంత్రం 4:30 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఓసీ ప్రభావిత ప్రాంతాల నివాసులు, భూ నిర్వాసితులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. సింగరేణి మాజీ ఉద్యోగులు,మాజీ ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యత ఉంటుందని, వీరు రాని యెడల ఇతరులకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్చేజ్ విభాగంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మణుగూరులో ప్రీ లోక్ అదాలత్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :**




మణుగూరు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు శనివారం ప్రీ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు పాల్గొని ప్రీ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడే కేసుల గురించి కక్షీదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సీహెచ్ రవికుమార్, సర్వేష్, వాసవి, భాస్కర్, మూర్తి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పీకేఓసీ-4 వ్యూపాయింట్‌ను ప్రారంభించిన జీఎం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4 నందు నూతనంగా ఆధునీకరించిన వ్యూ పాయింట్‌ను శనివారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, లక్ష్మీపతిగౌడ్, రాంబాబు, ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, డి.శ్రీనివాస్, వీరభద్రుడు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రిలో వైభవంగా సహస్ర కలశాభిషేకం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామివారి దేవస్థానంలో సహస్ర కళాశాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తులకు మంజరి అద్ది గోదావరి జలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు, ప్రసాద నివేదనా చేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ రమాదేవి, ఆలయ అధికారులు, అర్చకులు వైధిక సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా ఆర్‌సీహెచ్‌పీని సందర్శించిన రైల్వే అధికారులు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ)ని రైల్వే అధికారులు శనివారం సందర్శించారు. సౌత్ సెంట్రల్ రైల్వేస్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ అరవింద్ మాల్ఖాడే, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ దినకర్, ఏరియా ఆఫీసర్ మీనా కుమార్, ఇతర సీనియర్ రైల్వే అధజకారులు ఆర్‌సీహెచ్‌పీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆర్‌సీహెచ్‌పీ నుంచి బొగ్గు రవాణా గురించి అడిగి తెలుసుకున్నారు. రుద్రంపూర్ సైడింగ్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు, ఏరియా ఇంజనీర్ వీవీ దుర్గాప్రసాద్, ఆర్‌సీహెచ్‌పీ ఇంచార్జి ఎస్‌కే కరీముల్లా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని, పర్మిషన్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలి

### -పిడిఎస్, యూపివైఎల్ కమిటీల ఆధ్వర్యంలో డిటిఓ ఆఫీస్ నందు ధర్నా



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:** జిల్లాలో ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సుల వలన ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే జిల్లా రవాణా అధికారులు బాధ్యత వహిస్తారా, లేక ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా అని పిడిఎస్‌యు, యూపివైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, రాకేష్‌లు డిటిఓ ఆఫ్రీన్ సిద్ధికి అధికారిపై ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన కాకతీయ స్కూల్ బస్సు ఆక్సిడెంట్ ఘటనపై పిడిఎస్ యూపివైఎల్ జిల్లా నాయకులు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళగా వినతిపత్రం తీసుకోవడానికి డిటిఓ ఆఫ్రీన్ సిద్ధికి ఛాంబర్‌లోకి అనుమతించకపోవడంతో పాటు వినతిపత్రం తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ పిడిఎస్, యూపివైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదే డిటిఓ ఆఫ్రీన్ సిద్ధికి ఆఫీస్ ఛాంబర్ నందు ధర్నా చేయడంతో ప్రైవేట్ స్కూల్ ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్నా స్కూల్ యాజమాన్యంపై డిటిఓ అధికారిని ఆఫ్రీన్ సిద్ధికి ఆఫీసర్ చర్యలు తీసుకోకపోవడం ఉన్న ఆంతర్యం ఏమిటి అని, జిల్లా కలెక్టర్ ఖమ్మం నియోజకవర్గ మంత్రులు స్పందించి వారిని సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిడిఎస్, యూపివైఎల్ ఛాంబర్‌లో చేస్తున్న ధర్నాకి 4 గంటల తరువాత స్పందించినా డిటిఓ అధికారి ఫిట్నెస్ లేని పర్మిషన్ లేని బస్సులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పిడిఎస్, యూపివైఎల్ జిల్లా నాయకులు ధర్నాను ముగించారు. ఇప్పటికైనా ఆర్‌టిఓ జిల్లా అధికారులు స్పందించి ఫిట్నెస్ లేని, ఆర్‌టిఓ రూల్స్ పాటించని ప్రైవేట్ స్కూల్ బస్సులు సీజ్ చేయాలని, లేకపోతే జిల్లా అధికారులపై కూడా ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్, యూపివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరపు లక్ష్మణ్, ప్రేమ్ సింగ్, జిల్లా నాయకులు కరుణ్, శ్రీకాంతద్, సందీప్, ప్రదీప్, ప్రవీధ్వి, అనిల్, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసిన గ్రానైట్ అసోసియేషన్ కమిటీ



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:** ఇటీవల రెండవసారి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన గాయత్రి గ్రానైట్స్ సంస్థల అధినేత వద్దిరాజు రవిచంద్రను గ్రానైట్ లోకల్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. గాయత్రి గ్రానైట్ ఇండస్ట్రీస్ అధినేతగా రవచింద్ర గ్రానైట్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేశారని, ఆయన రెండవసారి మళ్లీ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల కమిటీ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన సహకారాన్ని పరిశ్రమకు అదే పద్ధతిలో కొనసాగిస్తారని, గ్రానైట్ పరిశ్రమకు పెద్దదిక్కుగా ఉంటారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వద్దిరాజు రవిచంద్రన్ యూనియన్ కమిటీ సభ్యులు, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం మార్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వెంపటి ఉపేందర్, నాయకత్వాన అదాలత్ నరేందర్, ఎస్‌కే.జానీమియా, తక్కళ్లపల్లి అశోక్, కత్రం శేషగిరి, వీరబోయిన నవీన్, నామాల నర్సింహారావు, ఇనుగుర్తి శంకరాచారి, నూనావత్ కిషన్, మద్దిశెట్టి రాంమూర్తి, అక్కినపల్లి శ్రీకాంత్, గోవింద్ భద్రం, కందుకూరి వెంకట్, ఏ.దిలీప్, వెంపటి వెంకటేశ్వర్లు, ఎంపీ రవిచంద్ర కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

# డిప్యూటీ సీఎంగారూ.. కరుణించరూ...!

### మధిర రైల్వేఫ్లైఓవర్‌పై ప్రమాదకరంగా గుంతలు బెంబేలెత్తిపోతున్న వాహనదారులు





**మధిరరూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మధిరలోని రైల్వేఫ్లైఓవర్‌పై ప్రయాణించాలంటే వాహనదారులు బెంబేలెత్తిపోతున్నాయి. ఈబ్రిడ్జి శ్లాబ్‌ల మధ్య ఉన్న రబ్బర్ ఫ్యాడ్లు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ఈ బ్రిడ్జిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ బ్రిడ్జి నిర్వహణ గురించి పట్టించుకొనే వారే కరువయ్యారని ప్రయాణీకులు వాపోతున్నారు. ముఖ్యంగా శ్లాబ్‌ల్లో రబ్బర్ ప్యాడ్లు ఊడిపోవడంతో చువ్వలు బయటకు వచ్చాయి. ద్విచక్రవాహనదారులు ఈ గుంతలు, చువ్వలను తప్పించే క్రమంలో పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో ద్విచక్రవాహనదారులు పలు ప్రమాదాలకు గురై క్షతగాత్రులయ్యారు. ఈ గుంతల వల్ల ద్విచక్రవాహనాల శాకప్స్ దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. బ్రిడ్జిపై 23చోట్ల రబ్బర్ ప్యాడ్లు ఉన్నాయి. కొన్నిచోట్ల రబ్బర్ ప్యాడ్లు లేకపోవడంతో చువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా తయారైంది. బ్రిడ్జిపై నడక దారిలో రాకపోకలు సాగించే పాదచారులు సైతం భయాందోళనకు గురవుతున్నారు. ఈ బ్రిడ్జిపై నడిబొడ్డున రైల్వే ట్రాక్ ఉండటంతో ప్రయాణీకులు, వాహనదారులు ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయకంపితులవుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క స్పందించే అధ్వానంగా తయారైన ఫ్లైఓవర్‌పై గుంతలకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని, ప్రయాణీకులు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

#### కొత్త రబ్బర్ ప్యాడ్లు ఏర్పాటు చేయాలి
#### బెజవాడ రవిబాబు, సీపీఐ నాయకుడు




మధిర ఫ్లైఓవర్ గుంతల్లో రబ్బర్ ప్యాడ్లు లేకపోవడంతో పాటు ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. ఈ విషయమై అధికారులు, ప్రజాప్రతి నిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జిపై శ్లాబ్‌ల మధ్య కొత్త రబ్బర్ ప్యాడ్లు ఏర్పాటు చేయడంతోపాటు గుంతలకు మరమ్మతులు చేయాలి.

#### ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి
#### మద్దాల ప్రభాకర్, డీవైఎఫ్ఐ నాయకుడు



ఫ్లైఓవర్ బ్రిడ్జిపై శ్లాబ్‌ల మధ్య ఏర్పాటు చేసిన రబ్బర్ ప్యాడ్లు దెబ్బతిని లేచిపోయాయి. దీంతో గుంతలు ఏర్పడి ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. వాహనాలను ఓవర్‌టేక్ సమయంలో ద్విచక్ర వాహనదారులు గుంతల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో ఈబ్రిడ్జిపై పలువురు ద్విచక్రవాహనచోదకులు ప్రమాదాలకు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు కలుగజేసుకొని గుంతలకు మరమ్మతులు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.







# సర్కారు ఇబ్బందుల్లో ఉంది

### నా ఒక నెల పెన్షన్ చేయూతగా ఇస్తున్న...
### రిటైర్డ్ ఏఆర్ కానిస్టేబుల్ నిర్ణయం

**ఖమ్మం,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన వార్తలు వింటున్న ఒక రిటైర్ట్ ఏఆర్ కానిస్టేబుల్ తనవంతు చేయూతను ప్రకటించారు. గత ప్రభ/త్వం రూ. లక్షల, కోట్ల అప్పును మిగిల్చిన ఫలితంగా రాఊష ఖజానా ఖాళీ అవ్వడాన్ని తెలుసుకున్న ఆయన తనకు వచ్చే ఒక నెల పెన్షన్‌ను ప్రభుత్వానికి ఇచ్చేశాడు. ఖమ్మం నగరానికి చెదిన గులామ్ జాఫర్ ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేసేవాడు. కాగా కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన తన ఉద్యోగానికి 1981వ సంవత్సరంలో రాజీనామా చేశారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన జాఫర్‌కు అప్పటి నుంచి ప్రతి నెలా రూ. 21వేలు పెన్సణ్‌గా వస్తున్నాయి. ప్రస్తుతం ఆయన వయస్సు 78సంవత్సరాలు అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్న విషయం తెలుసుకున్న జాఫర్ తనవంతు ఆర్థిక చేయూతను అందివ్వాలని నిర్ణయించుకున్నారు. సర్వీసులో ఉన్నంత కాలం ప్రభుత్వం తనకు వేతనం ఇచ్చిందని, స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా తన జీవన భృతి సజావుగా సాగడానికి పెన్షన్ ఇస్తుందని తెలిపారు. అలాంటి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలో తనవంతు కర్తవ్యంగా ఆర్థిక తోడ్పాటును అందించడం అవసరమని భావించి ఈ నెల పెన్షన్ ను ప్రభుత్వానికి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన సర్వీస్ నెంబర్‌తో కూడిన వివరాలను పొందుపరుస్తూ జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు లేఖ రాశారు. అనంతరం సంబంధిత వివరాలను తెలియజేస్తూ ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. జాఫర్ ప్రభుత్వం పట్ల విదేయత చూపుతూ, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌బాబు ఆధ్వర్యంలో విలేకరులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## ప్రభుత్వ డ్రైవర్ల సంఘం పట్టణ అధ్యక్షుడిగా పెరబత్తిని అబ్బు రాములు



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అత్యవసర సమావేశం శనివారం ఖమ్మం నగరంలోని సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.అబ్దుల్ హాకీమ్ ప్రసంగించారు. అనంతరం సంఘం అసోసియేట్ అధ్యక్షుడిగా కే.సుశేశ్వరరావు, ఖమ్మం పట్టణ అధ్యక్షుడిగా పెర బత్తిని అబ్బు రాములకు జిల్లా అధ్యక్షుడు ఎండి.అబ్దుల్ హాకీమ్ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఖాజా( మాజీ రెవెన్యూ డిపార్మెటంట్), ముఖ్య సలహాదారులు ఎస్‌కే.నయీం, ఎం.బాబురావు, జి.రాములు, మాజీ జిల్లా కార్యదర్శి జి.విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పంతులు, ఉపాధ్యక్షులు వై.వీరారెడ్డి, ఎం.రమేష్, జిల్లా కార్యదర్శి ఎస్‌కె.జానిమియా, సంయుక్త కార్యదర్శి అప్జల్ పాషా, హరి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# విజయ సంకల్ప యాత్ర విజయవంతం చేయాలి

## -బీజేపీ క్రమశిక్షణ కమిటీ

## రాష్ట్ర చైర్మన్ మార్తినేని ధర్మారావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :*

ఈ నెల 25న ప్రారంభమయ్యే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, పార్లమెంటు క్లస్టర్ ఇంచార్జి మార్తినేని ధర్మారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 25న విజయ సంకల్ప యాత్రను భద్రాచలంలో ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవసాయి ప్రారంభిస్తారని ఈ యాత్ర అక్కడి నుండి సారపాక మీదుగా ఇరవెండి, మొండికుంట, అశ్వాపురం మీదుగా మణుగూరు



అంబేద్కర్ సెంటర్ చేరుకుంటుందన్నారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు సాయంత్ర 4 గంటలకు రోడ్డు షో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోడ్ షోకు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి హాజరువుతారని అన్నారు. పినపాక నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్‌షో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామరాజు, మునుగు శ్రీనివాసరెడ్డి, ఐలయ్య, పున్నం భిక్షపతి, కృష్ణవేణి, దేవేంద్రవరప్రసాద్, లింగంపల్లి రమేష్, ముత్యాల వెంకటేశ్వరరావు, కుంజా రామకృష్ణ, చిర్రా సరస్వతి, ఈసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవా సమితి, వైద్య ఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం రేగులగండిలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ ఎస్ రవికుమార్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధులతోపాటు బీపీ, షుగర్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణవేణి, శ్రీకాంత్, కో ఆర్డినేటర్ మారేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఎంసీ క్వార్టర్స్‌కు జనరల్ కౌన్సిలింగ్ ప్రక్రియను శనివారం ఏరియాలోని పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు హౌజ్ అలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖాళీగా ఉన్న 29 ఎంసీ క్వార్టర్ల కోసం 49 మంది ఉద్యోగులకు ధరఖాస్తులు చేసుకున్నట్లు ఇందులో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి 23 మందికి క్వార్టర్స్ ఇవ్వడం జరిగిందని, సీనియారిటీని పరిగణలోకి తీసుకుని క్వార్టర్స్ కేటాయించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, బి.వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, శ్రీవైష్ణవి, ఏరియా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు రాంనర్సయ్య, వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు అందజేయాలి

## -మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :*

సాంగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ జమ వివరాలతో కూడిన పాసుపుస్తకాలు వెంటనే అందజేయాలని కోరుతూ ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్యను శనివారం ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగోతు మంగీలాల్, తాటి వెంకటేశ్వర్లు, కూపాకుల రాము, పి.వెంకటేశ్వర్లు, శంకర్, గురుమూర్తి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు సీఐని కలిసిన మున్నూరుకాపు యూత్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :*



మణుగూరు సీఐగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.సతీష్‌కుమార్‌ను శనివారం పినపాక నియోజకవర్గ మున్నూరుకాపు యూత్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కో ఆర్డినేటర్ సురేందర్‌పటేల్, యూత్ అధ్యక్షులు రంజిత్‌కుమార్, వెంకట్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# ఓబీ కార్మికులకు మెడికల్ బుక్స్ అందజేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీలో పని చేసే ఓబీ కార్మికులకు తక్షణమే మెడికల్ బుక్స్ అందజేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఓబీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఓసీ మేనేజర్ రాజేశ్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.మహేష్, కె.నగేష్, కె.ఉప్పలయ్య, సంపత్‌రాజ్, టి.స్వామి, సంగీత్, సతీష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 :*



పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలో సినీనటుడు, కమేడియన్ ఇజ్రాయిల్(తడివేలు) కుమారుడు రాజేష్ ఇటీవల మృతిచెందడంలో వారి నివాసంకు వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం

## వేసవిలో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలి

## వైద్యాధికారి దుర్గా భవాని

*పినపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో పినపాక వైద్యాధికారి దుర్గాభవాని ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం దుర్గా భవాని మాట్లాడుతూ వేసవిలో వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు, వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను తప్పనిసరిగా సంప్రదించాలన్నారు. అదేవిధంగా నివాస పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి. లక్షణాలు తెలిసిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఎక్కువగా మంచినీటితో పాటు కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్ నీరు తరుచూ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లతో పాటు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం, హెచ్ఇఓ వీరాస్వామి, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, ఆశ కార్యకర్త, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*పినపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మండల పరిధిలోని చింతల బయ్యారం వద్ద గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం శనివారం ఒడ్డుకుకొట్టుకు వచ్చింది. గమనించిన స్థానికులు ఇ.బయ్యారం పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ వెంకటప్పయ్య సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి స్థానికుల సాయంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు తరలించారు. అనంతరం ఎస్ఐ వెంకటప్పయ్య మాట్లాడుతూ మృతుని వయస్సు సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వ్యక్తి అని శరీరంపై ఎటువంటి దుస్తులు లేవని, సుమారు రెండు నుంచి మూడు రోజుల క్రితం వ్యక్తి చనిపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు స్థానిక ఇ.బయ్యారం పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.




# అమ్మలారా చల్లంగా చూడండి

### -వన ప్రవేశంతో ముగిసిన సమ్మక్క-సారలమ్మ జాతర
### -చివరి రోజు తగ్గని భక్త జనం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సమ్మక్క-సారలమ్మ జాతర చివరి రోజు భక్తజనం మొక్కులు చెల్లించుకునేందుకు పోటెత్తారు. ఇద్దరమ్మలను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర చివరి రోజు కావడంతో మండలంలోని బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని మొక్కుగా చెల్లించి చల్లంగ చూడండి అమ్మలారా అంటూ భక్తులు ప్రత్యేక పూజలను చేశారు. జాతర తేదీలను ప్రకటించిన నెలరోజుల





ముందు నుంచే మినీమేడారంగా పిలువబడే బొజ్జాయిగూడెం అటవీ ప్రాంతంలో కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మలను భక్తులు దర్శించుకుంటూ మొక్కులను చెల్లించుకుంటున్నారు. గడిచిన నాలుగురోజులుగా జాతర ప్రధాన గట్టాలు కావడం రెండు రోజులుగా సమ్మక్క-సారలమ్మలు గద్దెలపై కొలువదీరడంతో అశేషంగా భక్తజనం అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం జాతర చివరిరోజైనప్పటికీ అమ్మల వనప్రవేశం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నమ్మికొలిచే వారి కోర్కెలు తీర్చే సమ్మక్క-సారలమ్మల దర్శన భాగ్యంతో తాము పరవశించిపోయామని భక్తులు పేర్కొంటున్నారు. ప్రతి యేటా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య గననీయంగా పెరుగుతుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. సమ్మక్క-సారలమ్మలు ఎంతో మహిమాన్వితమైన శక్తిగలవారని కష్టాల్లో ఉండేవారి వెంట అమ్మలు ఎప్పుడూ ఉంటారని భక్తులు పేర్కొంటున్నారు. మరో నాలుగైదు రోజులు భక్తుల తాకిడి ఉండవచ్చని నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

---

### విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంటను వెంటనే చెల్లించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పెండింగ్‌లో విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్‌ను, స్కాలర్‌షిప్‌లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు భూక్యా శ్యామ్, జిల్లా కార్యదర్శి ఇర్ప రాజేశ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాంపాడి పృధ్వీ, సాంబ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అభిమన్యు కోరారు. శనివారం స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతున్న క్రమంలో వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్‌లను విడుదల చేయాలని అన్నారు. ప్రయివేటు విద్యాసంస్థలను రద్దుచేయాలని, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి వెంటనే కొత్త భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి




స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో గణేశ్, పార్థసారథి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

---

## 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి...

### ఎమ్మెల్యే కోరం చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

కామేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త): అక్షర నిర్మాణ్ ఫౌండేషన్ తెలంగాణ రెకగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ట్రస్మా సంయుక్త ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కొత్తలింగాల ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో 10వ,తరగతి విద్యార్థులకు అవగాహన, మోటివేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులకు రాబోవు 10వ,తరగతి వార్షిక పరీక్షల గురించి విలువైన సూచనలను చేశారు. మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, స్టేట్ సెక్రటరీ బి రమణరావు, ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, అక్షర నిర్మాణ్ సంస్థ అధ్యక్షులు మంచాల నాగరాజు మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఏ విధంగా సిద్ధం కావాలో



వివరించారు. ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్స్, స్కేల్ తదితర సామాగ్రిని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి వార్షిక పరీక్షలు బాగా రాసి ఖమ్మం జిల్లాలో కామేపల్లి మండలం మార్కులలో ప్రథమ స్థానాన్ని తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ట్రస్మా డివిజన్ బాధ్యులు వీరన్న, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, అమిరినేని దయానంద్ పాల్గొన్నారు. అక్షర నిర్మాణ్ ఫౌండేషన్ వాలంటీర్ జాన్ ఆలపించిన పాటలు,



చిన్నారి తన్మై డాన్స్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి.

---

### ఉచిత ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: నేషనల్ ఓరల్ పాథాలజీ దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి కామినేని దంత వైద్యశాల ఓరల్ పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 24 వరకు ఉచిత ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. డా॥ శ్యాం ప్రసాద్ రెడ్డి హెచ్ఓడి, డా॥సంధ్య, డా॥దీప్తి, డా॥ఉషిన్, డా॥కీర్తిల ఆధ్వర్యంలో క్యాంపులను నిర్వహించారు.

---

### రైతు హత్యపై విప్లవ సంఘాల నిరసన



ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రభాతవార్త24: వ్యవసాయ వ్యతిరేఖ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల పై పోలీసు కాల్పులు చేయించి యువ రైతును పొట్టన పొట్టుకున్నబిజెపి, కేంద్ర ప్రభుత్వ వైఖరి, ప్రధాన మోడి నిరంకుశ పాలనను ముక్తకంఠంతో ఖండించాలని విప్లవ సంఘాలు నాయకులు పిలుపునిచ్చారు. పోలీసుకాలుపుల్లో మరణించిన యువరైతు శుభకరన్ సింగ్ మృతికి నిరసన శనివారం బస్టాండ్ సెంటర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగఇఫ్టూ రాష్ట్ర నాయకుడు రామ్‌సింగ్, సారగపాణి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేఖ ప్రభుత్వమని ఈ ప్రభుత్వం మనుగడలో ఉంటేకార్పోరేట్ సంస్థలు తప్ప మరేవ్వరు బ్రతకేలరన్నారు. దీని దృష్ట్యా ఈ ప్రభుత్వానిక బుద్ధి చేపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామెల్, నర్సింహరావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరాముల సంతాప సభను విజయవంతం చేయాండి



ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రభాతవార్త24: ఇటీ వల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోడీ శ్రీరాములు సంతాప సభను ఎల్లాపూరం, పోచారం, భద్రుతండా వారి స్వగృహం నందు ఈ నెల 29న నిర్వహించనున్నట్లు ఎన్డీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భం శనివారం మాట్లాడుతూ, మానిక్యారంలోశ్రీరాములి స్మారక స్తూపం, సంతా సభ నిర్వహించన్నుట్లు ఈ కార్యక్రమానికి ఎన్డీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలనిపిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో శ్రీను, హర్ష, బావుసింగ్, రాజన్, వెంకన్న, బాలు, చిన్నబాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి ఓపెన్ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: రేపటి నుంచి బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఐదవ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించనున్నట్లు పరీక్షల కో-ఆర్డినేటర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 26వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించిన వారు వెబ్సైట్ ద్వారా హాల్‌టికెట్‌లను తీసుకోవాలని సూచించారు. పరీక్ష హాలులోకి సెల్‌ఫోన్‌లు, పుస్తకాలు అనుమతించబడవని కాపీయింగ్‌కు ఎటువంటి ఆస్కారం ఉండదని పేర్కొన్నారు.

### బ్యాంకింగ్ రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: రాబోవు రోజుల్లో బ్యాంకులు మరియు వాటి యొక్క విస్తృతమైన సేవలను సామాన్య ప్రజలకు అందించడంలో మానవ వనరుల అవసరాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు వివరిస్తూ బ్యాంకింగ్ రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ఐడిబిఐ రీజనల్ హెడ్ హసీం అన్నారు. శనివారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ చైర్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో మాట్లాడారు. మారుతున్న కాలంలో ఎంపిక ప్రక్రియల్లో దశలను వివరించారు .ఎవరెస్ట్ టెక్నాలజీస్ హైద్రాబాదు హెచ్ ఆర్ ప్రశాంత్ సాగి, చైర్మన్ ఆచార్య అలువాల రవి, డా॥ శ్రీదేవి, అవార్యులు బి.సరిత, అంజిరెడ్డి, డా॥మిర్యాల రమేశ్, కామర్స్, ఎకనామిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
కామేపల్లిలో సంతు సేవాలాల్ మహారాజ్ 285వ,జయంతి వేడుకలను ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాంప్రదాయ బద్దంగా మహా భోగ్ భండారో నిర్వహించారు.సేవాలాల్ మహారాజ్‌కు పూజలు నిర్వహించారు.గిరిజన మహిళలు సాంప్రదాయ వేషధారణతో భారీ గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సద్భావన్ సభలో ఇల్లందు



ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌లు ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య,టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపిడివో జి.రవీందర్,ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్,ఏవో బి.తారాదేవి ప్రసంగించారు.సేవాలాల్ మహారాజ్ బోధనలను అనుసరించాలని కోరారు.పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించిన జయంతి వేడుకలలో ఉత్సవ కమిటి అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్,గౌరవ అధ్యక్షులు బోడ



మంగ్యాజీనాయక్, ఉపాధ్యక్షులు బానోత్ ఉపేందర్‌నాయక్,ఎంపిపి బానోత్ సునీత,ఏపివో శ్రీరాణి,టిపిసిసి సభ్యులు లక్ష్మీనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపిపిలు జర్పల లక్ష్మణ్‌నాయక్,మాలోత్ సరిరాంనాయక్,బానోత్ నరసింహానాయక్,భూక్యా శ్రీనునాయక్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలాభాయి,జిల్లా అధ్యక్షురాలు ధరావత్ జ్యోతి,సేవాలాల్ పూజారి ఆంగోత్ రమేష్,సపావట్ కిషన్ నాయక్,అజ్మీర అర్జున్,అజ్మీర రాందాసు,మూడు కృష్ణప్రసాద్ నాయక్,పుచ్చకాయల వీరభద్రం,ఎంపిటిసిలు జి.గబ్రునాయక్,అజ్మీర హరి,అజ్మీర రాజు,మాలోత్ రామారావు,బానోత్ ఈరునాయక్,

గుజ్జర్లపూడి రాంబాబు,రాయల లక్ష్మయ్య,పంచాయతీ కార్యదర్శులు పెండ్ర అనిల్‌కుమార్,హట్కర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్



**చుంచుపల్లి, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:**
విద్యానగర్‌కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్ విద్యానగర్ బ్రాంచిలో ప్రతీ నెలా జరిగే స్మార్ట్ లివిగ్ ప్రోగ్రాం ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థుల్లో తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని ప్రేమను చూపే విధంగా ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని ఫ్యామిలీ ఫెస్ట్‌లో ఘనంగా నిర్వహించి విద్యార్థులకు వివరించారు. డీన్ కవితజ్యోతి శ్రీచైతన్య పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. ప్రిన్సిపాల్ వీరన్న పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించాలని, ఇంటి దగ్గర వారు ఏ విధంగా ప్రవర్తించాలి అనే విషయాలను తల్లిదండ్రులకు వివరించారు. శ్రీచైతన్య యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాషన, కో ఆర్డినేటర్లు జయరాజు, వెంకట్‌లు అభినందించారు.

## మామిళ్ళవారిగూడెంలో క్విజ్ పోటీలు



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం పాఠశాలలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. కాంప్లెక్స్ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో కాంప్లెక్స్ హెచ్‌ఎం పి ప్రసాదరావు ఆధ్వర్యంలో పోటీలు జరగ్గా మొత్తం ఏడు టీమ్‌లు పాల్గొన్నాయి. కాగా ఈ పోటీల్లో తిరుమలకుంటకు చెందిన ఎం ప్రణయ్ కుమార్, జి సురేష్ లక్ష్మణ్, ఆర్ లాస్య, పి అజయ్‌ల టీమ్ ప్రథమ స్థానంలో నిలవగా ఉసిర్లగూడెం పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, మామిళ్ళవారిగూడెం పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం, రెడ్డిగూడెం పాఠశాల విద్యార్థులు చతుర్థ స్థానంలో నిలిచారు. కాగా విజేతలకు జ్ఞాపికలతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, బాబూరావు, కృష్ణకుమారి, రాము, ఫణికుమారి, వసంత, రజని తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో గల మండల ప్రాథమికోన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో ఎంపిటిసి కాసాని దుర్గ– మురళి దంపతులు ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరికి విద్య అనేది ఎంతో ముఖ్యమని ప్రతీ ఒక్కరూ అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. కష్టపడి క్రమశిక్షణతో చదువుకోవాలని, ఆరోగ్య కరమైన పోటీ తత్వంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డాకులలకు ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ



**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 24, ప్రభావార్త:**
దమ్మపేట మండల బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తాత మధు శనివారం పట్వారిగూడెంలోని రాజేశ్వరరావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పరామర్శించిన వారిలో తెలంగాణ ఉద్యమ కారులు చుంచు విజయ్ కుమార్, డోకుపర్తి సుబ్బారావు, దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి దేవరపల్లి అజయ్, మండల కో ఆప్సన్ సభ్యుడు బుడే, ధార యుగేంధర్, అబ్దుల్, రెడిమళ్ల నాగయ్యలు ఉన్నారు.




## ఉత్సవ కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**
హరిహరక్షేత్రంలో త్వరలో జరుగనున్న మహాశివరాత్రి జాతర, శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారిబ్రహ్మోత్సవాల నిమిత్తం ఉత్సవ కమిటీని స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ శనివారం ప్రకటించారు.శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో మండల అధికారులు, గ్రామస్తుల సమక్షంలోఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 21 మందితో కూడిన ఉత్సవ కమిటీని నియమించి, తీర్మానం చేసి దేవాదాయ, ధర్మాదాయశాఖకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న కారణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, కనీస వసతుల ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఉత్సవ కమిటీకి అధికారులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ మేనేజర్‌పాకాల వెంకటరమణ, తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎస్సై షాహిన, ఎంపిఓ షబ్నా,వైద్యాధికారి ప్రియాంక, ఆర్ అండ్ బి ఎఇ లఖాన్ నాయక్, విద్యుత్ శాఖ ఎఇ తరుణ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇసాయి క్రిష్ణ, పలు శాఖల సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జీవధ్వజస్థంభ వార్షికోత్సవం



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని శ్రీ అంకమ్మతల్లి, తిరుపతమ్మ, గోపయ్య స్వామి, మహాలక్ష్మి దేవాలయంలోజీవ ధ్వజస్థంభ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రాత:కాలం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున అమ్మవారికి బోనమెత్తి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నంతిరుతమ్మ, గోపయ్యస్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. వార్షికోత్సవ వేడుకలలో మాజీశాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని కళ్యాణానికి పట్టువస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
నేడు అనగా 25వ తేదీన అశ్వారావుపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యాత్ శాఖ ఎడిఇ వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట 33/11 కెవి సబ్ స్టేషన్‌లో గల పేరాయిగూడెం మరియు అశ్వారావుపేట 11 కెవి ఫడర్ నందు మరమ్మత్తులు కారణంగా ఉదయం 9గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సమస్యలు పరిష్కరించాలంటే చంపుతారా...?



**కారేపల్లి,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
రైతుల సమస్యలు పరిష్కరించాలని పంజాబి సరిహద్దుల్లో పోరాడుతున్న రైతులపై మోడీ ప్రభుత్వం జరిపిన కాల్పుల కారణంగానే యువరైతు మరణించాడని, దానికి పూర్తి బాద్యత కేంద్రం వహించాల్సింది మోడీ ప్రభుత్వమేనని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. మోడీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను సీపీఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ నిరసన సభలో వజ్రా రామారావు అధ్యక్షతన వహించగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్రలు మాట్లాడుతూ... గతం సంవత్సరం పైగా అన్నదాతలు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు నిర్వహించగా రైతులకు క్షమాపణలు చెప్పి నల్ల చట్టాలు రద్దు చేస్తామని హామీని ఇచ్చి, మోసగించినట్లు తెలిపారు. కనీస మద్దతు ధర చట్టాన్ని చేయకపోయిన మాట తప్పిన ఫలితంగా నేడు మరళ ఉద్యమం జరుగుతుందన్నారు. ఈ ఉద్యమాన్ని చర్చల ద్వారా గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం శత్రువులపై దాడి జరిపినట్లుగా డ్రోన్లతో దాడులు, పొగ బాంబులు టీఆర్ఎస్ భారీ కేడ్లు మొదలైన వాటిని ప్రయోగించి అన్నదాతల చావుకు కారణమవుతుందని విమర్శించారు. ప్రతినిత్యం రాముని కొలిచే మోడీ ఇలాంటి రైతులపై నిర్బంధానికి పాల్పడడం దుర్మార్గమని తెలిపారు. చనిపోయిన ఎవరైతే రూ. కోటి నష్టపరిహారం చెల్లించాలని అప్పులు రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కనీస మద్దతు ధర చట్టాన్ని ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తలారి దేవప్రకాష్, హామాలీ యూనియన్ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, సంపత్ రాయుడు, తిరుపతయ్య, బాబు, రాజు, చింతల హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.




## మాస్ లైన్ మహాసభలకు తరలిరండి....



**కారేపలి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
3 విప్లవ పార్టీల ఐక్యత సభలకు విజయవంతం చేయాలని సీపీఐ ఎమ్మెల్యే మాస్ లైన్ గ్రామ కార్యదర్శి రావుల నాగేశ్వరారవు శనివారం పేర్కొన్నారు. మండల పరిధిలోని మాదారంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలో జరిగే 3పార్టీల ఐక్యత మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం దేశంలో ప్రజల వారి మౌలిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే పాషిజం ప్రజలను విభజించి శ్రామిక వర్గాల మధ్య చిచ్చు పెడుతూ వైషమ్యాలు పెంచుతుందని అన్నారు. 3విప్లవ పార్టీలు ఒకతాటి పైకి వచ్చి మాస్ లైన్‌గా ఏర్పడడం విప్లవోద్యమంలో ఒక మైలురాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కోయిల శ్రీనివాసరావు, వేములపల్లి వీరన్న, గ్రామ నాయకులు ముక్తి నాగేశ్వరరావు, కోయిల ఉపేందర్, కోయిల వెంకన్న, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి



**వైరా, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**
వైరాకి 26వ తారీఖున సోమవారం వస్తున్న బిజెపి సంకల్ప యాత్రని విజయవంతం చేయాలని వైరా అధ్యక్ష, కార్యదర్శులను కోరిన డాక్టర్ జివి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మూడోసారి మోడీ సర్కారు రావడం కోసం మనంమందరం కంకణబద్ధులై పనిచేయాలని, వైరాలో విజయ సంకల్ప యాత్రకి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ బిజెపి అధ్యక్షులు ఆలే భద్రయ్య, బిజెపి వైరా టౌన్ ప్రధాన కార్యదర్శి మనుబోలు వెంకటకృష్ణ, బిజెవైఎం వైరా టౌన్ అధ్యక్షులు వెంకట్‌యాదవ్, ఓబిసి మోర్చా వైరా టౌన్ అధ్యక్షులు ఓర్సు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం

**వైరా, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**
వైరా చెరువు గట్టు అలుగుల వద్ద వెలిసిన శ్రీదాసాంజనేయస్వామి నాల్గో వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మాఘమాస పాఢ్యమి ఆదివారం ఉదయం 10.30గంటలకు శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి ఆదిత్యశర్మ, శ్రీదాసాంజనేయస్వామి ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం 7.30గంటలకు పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజా కార్యక్రమాలు 9గంటలకు హనుమాన్ చాలీసా వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున భక్తులు అందరూ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణం తిలకించి తీరర్థప్రసాదాలు స్వీకరించి మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగాలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ రోశయ్య పై అవిశ్వాస తీర్మానం

*తక్షణమే ఎన్నిక నిర్వహించి సొసైటీ చైర్మన్ పదవిని భర్తీ చేయాలి*

**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ కాట్రాల రోశయ్యపై అవిశ్వాస తీర్మానం పెట్టిన్నట్లు సొసైటీ డైరెక్టర్లు ఖమ్మం డీసీవో మురళీధర్‌రావుకు రాతపూర్వకంగా పత్రం శనివారం అందజేశారు.అనంతరం డైరెక్టర్లు మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు రాజీనామా చేయడంతో ఆయన స్ధానంలో వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్న కాట్రాల రోశయ్యకు బాధ్యతలు అప్పగించడం పట్ల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.తక్షణమే ఎన్నిక నిర్వహించి సొసైటీ చైర్మన్ పదవిని భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 10మంది సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఢిల్లీ రైతు ఉద్యమాన్ని బలపరచాలి



**వైరా, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**
ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసూనత మరల ఉద్యమం చేపట్టి పంజాబ్ రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రింగు రోడ్డు వదనద నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ స్వామినాధన్ సిఫార్సులను అమలు చేయాలని, కనీసం మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, పంటల ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50% కలిపి మద్దతు ధర ప్రకటించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపోంలో దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ, రూరల్ మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, నాయకులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నర్సింహారావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్‌రావు, సంక్రాంతి నర్సయ్య, నారికొండ అమరేందర్, పారుపల్లి శ్రీనాథ్‌బాబు, ఓర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్ జానిమియా, యనమద్ది కృష్ణ, వడ్లమూడి మధు, కామినేనిరవి, చిత్తారు మురళి, దేవబత్తిని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కొణిజర్ల లో మోడీ దిష్టిబొమ్మ దహనం

**కొణిజర్ల, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**



ఢిల్లీ రైతు ఉద్యమాన్ని బలపరచాలని, మద్దతు ధరల చట్టాన్ని సాధించాలని ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ అవలంభిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసిస్తూ నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం సిపిఎం మండల కమిటీ రైతు సంఘం దహనంచేసింది. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2020వ సంవత్సరంలో తీసుకొచ్చిన కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక మూడు చట్టాలకు వ్యతిరేకంగా లక్షలాది మంది రైతులు ఢిల్లీని చుట్టుముట్టి పోరాడి ప్రభుత్వాన్ని వెనక్కు నెట్టి విజయం సాధించిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ సాక్షాత్తు దేశ ప్రజలకు మీడియా ద్వారా భారతజాతి నన్ను క్షమించాలని ప్రాధేయబడ్డాడు. అమలు కాకుండా చూస్తానని హామీ ఇచ్చి అదే రైతు వ్యతిరేక చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి పూనుకున్నాడరని, నేడు ఢిల్లీలో మరో మారు రైతు ఉద్యమం ప్రారంభమైందని, ఆ రోజు రైతుకు కనీస మద్దతు ధర కల్పిస్తానని చెప్పారని, నేటి వరకు తాత్సారం చేస్తూ అమలు చేయాలని అడిగిన రైతులపై పాశవికంగా దాడులు కొనసాగిస్తుందని, ఢిల్లీలో ఉద్యమం మొదలైందని అన్నారు. ఈ ఉద్యమాన్ని బలపరచడం మద్దతు ఇవ్వడం భాగస్వాములు కావడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్రమల మాధవరెడ్డి, మండల సిపిఎం మండల కమిటీ సభ్యులు అన్నవరపు వెంకటేశ్వర్లు, కట్టా రాంబాబు, బోయినపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి కాటయ్య, చల్లా నారాయణ, ఖాసింబేగ్, బొడ్డుపల్లి వీరభద్రం, దుగ్గినేని అజయ్ పాల్గొన్నారు.


## చెరువు సొసైటీ సభ్యత్వాలపై తహాశీల్దార్‌కు వినతి



**కారేపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
మత్స్యకార సొసైటీలో సభ్యులమైఏన మమ్మల్ని అక్రమంగా తొలగించారని మా సభ్యత్వాలను పునరుద్దరించాలని సొసైటీ సభ్యులుగా కొనసాగుతున్న తమను అక్రమంగా తొలగించారని పేర్కొంటూ, సొసైటీ చెరువులో ఉన్న సభ్యత్వాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సింగరేణి మండల తహాశీల్దార్ సంపత్‌కుమార్‌కు గేటు కారేపల్లి, రామకృష్ణాపురం, మత్స్యకారులు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని గేటు కారేపల్లి పెద్ద చెరువు, ఇతర కుంటలలో మత్స్యకారులు ఏళ్ళతరబడి సొసైటీలో ఏర్పాటు చేసుకొని చెరువులను జీవనాధారంగా బ్రతుకుతున్నామని, ఈ క్రమంలో సుమారు నాలుగేళ్ళుగా తమను సభ్యులుగా అంగీకరించడం లేదని సొసైటీకి చెందిన మత్స్యకారులు పలు దఫాల్లో అధికారులకు వినతిపత్రం అందజేశామన్నారు. వీటిపైన స్పందించిన ఏడిఏ ఆంజనేయస్వామి ఎన్నికల అనంతరం పూర్తి స్ధాయిలో విచారణ చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని, గతంలో హామీ ఇచ్చారని, ఈ హామీ మేరకు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కారేపల్లి మత్స్యకారులు తురక నారాయణ, తురక కోటేశ్వరరావు, రవి, పేర్ని వెంకటేశ్వర్లు, పిట్టల సత్యనారాయణ, రెడ్డబోయిన కొండయ్య, రెడ్డబోయిన చిన్నవెంకన్న, రెడ్డెబోయిన పెద్ద వెంకన్న, రెడ్డెబోయిన సత్యనారాయణ, అడప వీరయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కల్లూరులో సమాచార హక్కు చట్టానికి తూట్లు



కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలో పలు కార్యాలయాలకు ముందు ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు తప్పుల తడకలతో దర్శనమిస్తున్నాయి. కొన్ని కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు కూడా లేవు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు, అధికారుల పేర్లు, సెల్ నెంబర్లు కార్యాలయాలకు వచ్చినప్పుడు ఫోన్ చేసి లేదా అధికారుల నెంబర్లు తెలుసుకోవాలంటే సమాచారం దొరకకుండా ఉంది. దీంతో సమాచార హక్కు చట్టంకు అధికారులే నేరుగా తూట్లు పొడుస్తున్నారు. కల్లూరు ప్రభుత్వాసుపత్రి, గ్రామాల్లో గ్రామపంచాయితీ కార్యాలయాల ముందు ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులలో తప్పుల తడకలతో ఏర్పాటు చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం బదిలీ అయిపోయిన అధికారుల పేర్లు కూడా సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులో ఏర్పాటు చేశారు. దీంతో తికమక పడుతున్నారు. అదే విధంగా కమ్యూనిటీ హాల్ సెంటర్ కల్లూరు ముందు వివరాలు సమాచారం హక్కు చట్టం సూచిక బోర్డులో ఏర్పాటు చేశారు. పెద్ద సార్లకు మార్చడంలో తీరిక లేకుండా పోయింది. గ్రామీణ ప్రాంత ప్రజలు దీంతో తికమక పడుతున్నారు. అదే విధంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్లూరు ముందు వివరాలు సమాచారం హక్కు చట్టం సూచిక బోర్డులు పొందుపరచకపోవడం వలన రోగులు, ప్రజలు తెలుసుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా పంచాయితీ కార్యాలయాల ముందు కార్యదర్శులు సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులలో పంచాయితీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏర్పాటు చేసిన సూచికబోర్డులో అన్ని తప్పులు తడకలే సమాచార హక్కు చట్టం 2005లో ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే క్రిమినకల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని చర్చిస్తున్నారు.




## తల్లాడలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

దేశానికి అన్నం పెట్టే రైతులపై కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా దేశ ద్రోహం కేసులు మోపుతుందని రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. బీహార్‌లో గిట్టుబాటు ధర కల్పించాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న యువ రైతుపై మోడి ప్రభుత్వం విచక్షణా రహితంగా కాల్పులు జరిపి అన్యాయంగా చంపటాన్ని నిరసిస్తూ శనివారం తల్లాడలో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం ఓట్ల కోసం స్వామినాథన్‌కి భారతరతన ఇచ్చి స్వామినాథన్ సిఫారసు సూచనలను అమలుచేయకుండా ఆయన్ను అవమానిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అలాంటి ప్రయత్నాలు మానుకొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లేకపోతే రైతాంగ పోరాటాలు ఉధృతం చేస్తామని, కార్పోరేట్లకు లాభాలు కల్పించే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, షేక్ లాల్ మియా, డి. శ్రీనివాసరావు, కొండే వెంకటేశ్వర్లు, రాజారత్నం, పుల్లమ్మ, తమ్మారపు వెంకటేశ్వర్లు, కొమ్మినేని రాంబాబు, చల్లా నాగేశ్వరరావు, రేగళ్ళ సత్యం, కొమ్మినేని బాబు, ఎస్‌కె. జాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామివారి విగ్రహ ప్రతిష్టామహోత్సవం





సత్తుపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, రుద్రాక్షిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వాముల విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం శనివారం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ వాస్తవ్యులు, హై కోర్టు న్యాయమూర్తి డా. జయపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మి రెడ్డిల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో శ్రీ శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాధానాచార్యులు దివి బాలాజీ రంగాచార్య సమక్షంలో 20 మంది ఋత్వికుల వేథ మంత్రోశ్చరణల మధ్య ఉదయం 11. 46 నిమిషాలకు ఆలయంలో ద్వజ స్తంభ మరియు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ హాజరు కాగా, వారికి ఆలయ నిర్మాణ కర్తలు దాసరి జయపాల్ రెడ్డి, లక్ష్మి రెడ్డిలు వారి కుమార్తెలు కర్ణాటక రాష్ట్ర ఫుడ్ అండ్ అగ్రికల్చర్ కమిషనర్ రోహిణి సింధూరి, డా. ప్రియాంక, కుమారుడు సాయి వర్ధన్ రెడ్డిలు పూర్ణకుంభంతో పాటు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలకు సేవలందించిన వాలంటీర్లకు ఆలయ నిర్మాణ కర్తలు శ్రీ సీతారామచంద్ర రూపాలతో ముద్రించిన రూ. 1 లక్ష విలువగల టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ నిర్మాణ కర్తలు డా. జయపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మి రెడ్డిలు భక్తులకు ఉదయం అల్పాహారాన్ని ఏర్పాటు చేయడంతో పాటు మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. రుద్రాక్షిపల్లి గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామివార్ల అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూచి చిలకమ్మ, మాజీ ఎంపిటిసి సభ్యులు దాసరి శ్రీధర్ రెడ్డి, దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఒగ్గు భూపతిరెడ్డి, ధనలక్ష్మి, ధారవత్ రామారావు పాల్గొన్నారు.

***శ్రీ శ్రీనివాసుని కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే :***

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపూరి కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు రాగల చంద్రరెడ్డి, విష్ణురెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్న కేశ్వరరావు, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వరరావులు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌ను సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఎండోమెంట్ ద్వారా నిధులు సమకూర్చే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మానుకోట ప్రసాద్, కమల్ పాషా, వంగరి రాకేష్ బత్తుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన సండ్ర



తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని శనివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు తాతా మధు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, శీలం కోటారెడ్డి, కేతినేని చలపతిరావు, ముఖ్వా మురళి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య దశదిన కర్మలో పాల్గొన్న మట్టా



కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామానికి చెందిన కీ.శే. పాములపాటి రామచంద్రయ్య దశదిన కర్మలో శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్‌రావు, దారా రంగ, బొప్పన శ్రీనాథ్, మండల కాంగ్రెస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్‌గా దగ్గుల నాగిరెడ్డి



తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్‌గా తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డిని ఎంపిక చేసినట్లు తెలిసింది. నాగిరెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. సత్తుపల్లి శాసనసభ్యురాలిగా డాక్టర్ మట్టా రాగమయి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్‌ను ఎంపిక చేయగా డైరెక్టర్లుగా తల్లాడ మండలానికి చెందిన నాగిరెడ్డిని ఎంపిక చేసేందుకు నేడో, రేపో ఉత్తర్వులు రానున్నట్లు తెలిసింది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

11 కెవి అంజనాపురం ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాధపురం, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, గాంధీనగర్ తండా తదితర గ్రామాలలో ఆదివారం ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎఈ రాజేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కావున ఈ గ్రామాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## మల్లారం స్మశాన వాటికలో శివుని విగ్రహం ఏర్పాటు



తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కృష్ణయ్య మరియు వారి మాతృమూర్తి కటికి మహాలక్ష్మి జ్ఞాపకార్థం వారి దశదిన సందర్భంగా మల్లారం స్మశాన వాటికలో కుటుంబ సభ్యులు శివుని విగ్రహం ఏర్పాటు చేయగా విగ్రహాన్ని శనివారం ఎస్సై బి. కొండల్‌రావు, ఎంపిఓ, మల్లారం ప్రత్యేకాధికారి కొండపల్లి శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ సెల్ మండల అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, మాజీ వార్డు సభ్యులు తోట కృష్ణయ్య, దాసరి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, చెరుకూరు వెంకటేశ్వర్లు, కటికి శ్రీనివాసరావు, గాదె శేషయ్య, దుగ్గిదేవర రవీంద్ర, ధనకొండ నరసింహారావు, వారి కుటుంబ సభ్యులు విగ్రహ దాత ఎర్రి రాంబాబు దంపతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

## కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):*
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని కాం గ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని, గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా సరిహద్దులలోని పైనంపల్లి గ్రామంకు వచ్చిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, శ్రీలక్ష్మీ దంపతులకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అంతకు ముందు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం లోని తమ్మర గ్రామం వద్ద శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు నాచేపల్లి గ్రామంకు చెందిన రాయల రమేష్ కుమార్తె వివాహంను పురస్కరించుకుని పొంగులేటి ప్రసాదరెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, పైనంపల్లి గ్రామం నందు ఇటీవల వివాహం చేసుకున్న ఉపేందర్ దంపతులను వారు ఆశీర్వదించారు. గువ్వలగూడెం గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న వృధీకృష్ణ దంపతులను వారు ఆశీర్వదించారు. నేలకొండపల్లి లోని శ్రీసత్యసాయి ధ్యాన మందిరం నందు జరుగుతున్న రజిత వార్షికోత్సవంకు వారు హాజరై ప్రత్యేక పూజలు చేసారు. అంతేకాక, కొరట్లగూడెం గ్రామం వద్ద జరుగుతున్న మినిమేడారం జాతరలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, ఎంపిటిసి మెంబర్-2 దోసపాటి కల్పన, రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, రేగూరి హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, కట్టెకోల నాగార్జున, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, లక్కం కొండలు, కడియాల నరేష్, ఆరెకట్ల గురవయ్య, మరికంటి రమేష్, తేజావత్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టు లక్ష్యం: తమ్మినేని





*ముదిగొండ,ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :*
దేశాన్ని ఫాసిస్ట్ హిందుత్వ దేశంగా మార్చేందుకు సంఘ్ పరివార్ బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల పరిధిలోని కమలాపురం పంచాయితీ పరిధిలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సీపీఎం సీనియర్ నాయకుడు బొజ్జా గాంధీ సంతాప సభ నూతనంగా ఏర్పాటు చేసిన బొజ్జాగాంధీ స్మారక స్థూపాన్ని తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి కుక్కల కుటుంబరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.... ఫాసిస్టు మనువాద బీజేపీ దేశంలో మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్నదని అన్నారు. హిందుత్వ భావజాలాన్ని ప్రజల్లో పెంచి దేశాన్ని కషాయకరణ చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు అయిన మోదీ అమిత్‌షా ద్వయం నుండి రక్షించాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ కూటమి ఓడించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రతిపాదిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్య్రం కనుమరుగు అవుతున్నాయన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు పిల్లిమొగ్గలు పడుతుందన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.... బొజ్జా గాంధీ పార్టీలో చురుకైన కార్యకర్త అని ఆయన యుక్త వాయసులో పేద ప్రజల బతుకులో నింపేందుకు వెలుగులు నింపేందుకు కమలపురం చుట్టూ ప్రజల గ్రామంలో దోపిడీ దొరతనలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు బండి పద్మ, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, సీపీఎం మండల నాయకులు టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, మరీకంటి వెంకన్న, ఇటుకు నాగేశ్వరరావు, మందరావు వెంకన్న, యంద్రపల్ల రవికుమార్, కోలేటి ఉపేందర్, కందిమల్ల తిరుపతి, పయ్యావుల ప్రభావతి, గ్రామ నాయకులు కుక్కల రామచంద్రం, బొజ్జా వెంకన్న, గురిజాల వెంకన్న, బొజ్జా గాంధీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎట్టి పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకోవద్దు

## -హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):*
ఆత్మహత్యల వలన సమస్యలు పరిష్కారం కావని, రైతులు ఎవ్వరు ఎట్టి పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకోవద్దని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్ వెల్లడించారు. శనివారం రాత్రి నేలకొండపల్లి సమీపం లోని సిద్ధార్థ ప్రకృతి యోగా విద్యాలయం ఆవరణ నందు రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రకృతితో మానవులు సహజీవనం చేస్తే ఆసుపత్రికి వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు. డెబ్బై శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ఎప్పుడుపరిస్థితులు ఒకేలాగ ఉండవని ఆయన చెప్పారు. నేడు విద్యా విధానం కమర్షియల్‌గా మారిందని ఆయన అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ప్రేమ,దయతో ఉండాలని ఆయన చెప్పారు. వ్యవసాయరంగంలో వస్తున్న దుష్పలితాలను నివారించాలని ఆయన చెప్పారు. సమాజం అంతా కెమికల్, ప్లాస్టిక్‌మయంగా మారిందని ఆయన చెప్పారు. నకిలీ విత్తనం కంపెనీల పై చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. స్వామినాధన్ కమీషన్‌లోచెప్పింది అమలు చేయడం లేదన్నారు. దాదాపు పదహారు నెలలు రైతులు నల్లచట్టాల పై ఉద్యమం చేసారని ఆయన అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వలననే రైతులు మళ్ళీ ఉద్యమంతో ఢిల్లీ బాట పట్టారని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ రావాలంటే రైతులు అందరు కల్సి ఉద్యమించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వంలో మార్పు రావాలంటే రైతులు, కార్మికులు కల్సి ఉద్యమించాలని ఆయన చెప్పారు. మంచి సమాజం కోసం అన్యాయం, అక్రమాల పై పోరాడాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ ప్రకృతి యోగా విద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర, రైతు సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రసేన, నాయకులు రఘునాథ్, లక్ష్మీనారాయణ, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, రైతు నాయకులు మన్నె కోటేశ్వరరావు, సిరికొండ నాగేశ్వరరావు, చెరువు నర్సింహారావు, ఇంటూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.






# నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్ధం



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):*
ఢిల్లీ సరిహద్దులలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న రైతుల పై పోలీసులు అకారణంగా కాల్పులు జరిపి యువ రైతు మృతికి కారణమైన కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో,ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పైన వారు ప్రధాన మంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. కేంద్ర బిజెపి ప్రభుత్వంకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేసారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే చట్టం చేయాలని, రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నర్సింహారావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, బెల్లం లక్ష్మీ, మండడపు మురళీ కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, కేవి చారి, చావా రామయ్య, ఏసు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లీమ్‌ల సమస్యలను పరిష్కరించాలి

## -బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నేత షేక్.షరీపుద్దీన్



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):*
నిరుపేద ముస్లీమ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష కరించే విధంగా కృషి చేయాలని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడుషేక్.షరీపుద్దీన్ వెల్లడించారు. శనివారం హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయం నందు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ అధ్యక్షుడు అప్సర్‌పాషాను ఆయన కల్సి నిరుపేద ముస్లీమ్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ అధ్యక్షుడు అప్సర్‌పాషాకు ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థపై సన్నగిల్లుతున్న విశ్వాసం

-కుప్పకూలుతున్న ప్రజాస్వామిక వ్యవస్థలు
-అవినీతి లేని సమాజం కోసం ప్రయత్నించండి
-ఐఏఎల్ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్



ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి: పాలకవర్గాల, రాజకీయ నేతల జోక్యంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని రిటైర్డ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చంద్రకుమార్ పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా, నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని, లేదంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఛండీఘఢ్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు, సుప్రీం తీర్పును ఉదహరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఉమ్మడి ఖమ్మం జిల్లా తొమ్మిదవ మహాసభ శనివారం మకల భాస్కర్‌రావు ప్రాంగణం(డిపిఆర్‌సి)లో జరిగింది. పెమ్మసాని పట్టాభి, ఉదయ్ భాస్కర్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉండటం శ్రేయస్కారం కాదని, త్వరితగతిన తీర్పులు రావడం ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వారికి మేలు జరుగుతుందన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి రూ.20వేల ఆర్థిక లావాదేవీలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే రూ.10లక్షలు ప్రభుత్వం ఖర్చు పెడుతుందని, కానీ ట్రిబ్యూనల్స్ తీర్పును అంగీకరించడం లేదని అన్నారు. న్యాయ మూర్తుల ఎంపికకు సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం న్యాయ ప్రమేయం లేకుండా ప్రధాని మంత్రి వర్గ సభ్యుడు, విపక్ష నేతతో కూడిన న్యాయమూర్తులను ఎంపిక చేయడం సమాంజసం కాదన్నారు. న్యాయవ్యవస్థలో కొందరు పదవీ విరమణ చేసిన వెంటనే రాజ్యసభ సభ్యులుగా, గవర్నర్‌లుగా నియమించబడటం ద్వారా తీర్పులలో అనుమానానికి తావిచ్చినట్లవుతుందన్నారు. న్యాయవాదులు బాధితుల పక్కన నిలవాలన్న చంద్రకుమార్, నిజాయితీ, నిబద్ధత న్యాయవాద వృత్తికి ప్రధానమైనవన్నారు. సంపన్న వర్గాలు బ్యాంకులను లూటీ చేసి విదేశాలకు పారిపోతున్న పట్టించుకోని పాలకులు, రైతు తీసుకున్న అప్పు చెల్లించకపోతే ఇల్లు, పొలం జప్తు చేస్తున్నారని, ఇది వేల కోట్ల అప్పు తీసుకున్న వారికి ఎందుకు వర్తింపజేయడం లేదని ప్రశ్నించారు. వేమన పద్యాన్ని ఉదహరించిన చంద్రకుమార్ ఉన్నత స్థానాల్లో ఉన్న వారు కాసులకో, రాజకీయ ఒత్తిళ్లకో గురికావడం వల్లనే ఈ పరిస్థితి చోటు చేసుకుంటుందన్నారు. పాలకవర్గాలు సక్రమంగా పనిచేయాలంటే ఎన్నికల్లో ప్రలోభాలను నిలువరించాలి. అందుకు నిజాయితీ గల ఎన్నికల కమిషన్ ఉండాలన్నారు. చట్టాల మార్పు సామాన్యులకే సానుకూలత ఇవ్వాలి, కానీ మారుతున్న చట్టాలు గుదిబండలుగా మారుతున్నాయన్నారు. రూ.14లక్షల కోట్లుగల ఎగవేత దారులకు లేని చట్టం లక్ష అప్పు తీసుకున్న రైతులకు వర్తింపజేయడం ఎంత వరకు సమాంజసం అన్న ప్రశ్నకు ఊతం కావాలి. న్యాయవాద సంఘాలు, ముఖ్యంగా ఐఏఎల్ లాంటి సంస్థలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చంద్రకుమార్ సూచించారు. జూనియర్ న్యాయవాదులు జాలి, దయ, కరుణ, పేదల పట్ల ఆపేక్ష, పట్టుదల, తపనతో పనిచేయాలని, వాదనలు వినాలని, మనసుతో చదవాలని, సీనియర్లను, న్యాయమూర్తులను గౌరవించాలన్నారు. కొత్తగూడెం డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జీ పాటిల్ వసంత్, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ వృత్తి సమస్యలపై మాట్లాడారు. జూనియర్ న్యాయవాదులకు సూచనలు అందజేశారు. మహాసభకు ముందు ఐఏఎల్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు ఆవిష్కరించగా, మేకల భాస్కర్ చిత్ర పటానికి బొమ్మగాని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఎమ్మెల్సీ ఓటరు జాబితా సిద్ధం

కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:



వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలికి జరగనున్న ఎన్నికలకు ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్ - ఖమ్మం - నాల్గొండ శాసనమండలికి జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికలకు ముసాయిదా ఓటరు జాబితాను కలెక్టర్ విడుదల చేయగా, జిల్లాలో మొత్తం 36,926 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారన్నారు. అందులో పురుషులు 20,900 మంది, స్త్రీలు 16,026 మంది ఉన్నారని, జిల్లాలోని 29 ప్రదేశాల్లో 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలన చేసుకొని అభ్యంతరాలు తెలియజేయడానికి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతరావు పరిష్కారం తర్వాత తుది ఓటరు జాబితాను ఏప్రిల్ 4వ తేదీన ప్రకటిస్తామని అన్నారు.

## జిల్లాలో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా : ఎస్ఈ రమేష్

కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:

జిల్లాలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని, రాబోవు వేసవి కాలం దృష్ట్యా, విద్యుత్ కార్యాలయంలో సర్కిల్ ఆఫీస్‌లో 24/7 గంటలు కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఈ రమేష్ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సరఫరాకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే కంట్రోల్ రూమ్ నంబర్ 7901628365 ఫోన్ చేయాలని తెలిపారు.



## ప్రత్యేక జైలును సందర్శించిన జడ్జీ సూరిరెడ్డి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టు జడ్జీ సూరిరెడ్డి శనివారం భద్రాచలం స్పెషల్ సబ్ జైలును సందర్శించారు. జైలు నందు ఉన్న అండర్ ట్రయల్ ముద్దాయిలతో ముచ్చటించి వారి బాగోగులు, భోజనం వసతులు, లీగల్ ఎయిడ్ సహాయం వంటి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. జైలు పర్యవేక్షణ అధికారి ఉపేందర్ ముద్దాయిలకు ఉన్న వసతుల్లో లైబ్రరీ, యోగ, ములాఖత్ వంటివి కూడా కల్పిస్తున్నామని జడ్జీకు వివరించారు. అనంతరం జ్యుడిషియల్ కోర్టు నందు ప్రీ లోక్ అధాలత్‌ను ఏర్పాటు చేశారు. మార్చి 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అధాలత్‌ను పురస్కరించుకుని ముందుగా ప్రీ లోక్ అధాలత్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జీతో పాటు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబ దుర్గభాయ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి నవీన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ఎస్పీఆర్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికల విద్య బలోపేతం కావడానికి సంబంధిత ఎస్పీఆర్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణ క్రమం తప్పకుండా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శనివారం తన ఛాంబర్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్పీ ఆర్పీలతో ప్రాథమిక విద్య మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన బాల, బాలికలకు ఇంగ్లీష్‌లో క్షుణ్ణంగా చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు, పిల్లలందరికి వచ్చేలా సంబంధిత ఎస్పీ ఆర్పీలు కృషి చేయాలని, ముఖ్యంగా ఇంగ్లీష్‌లో ఓక్స్, సెంటెన్స్, పేరాల తప్పనిసరిగా రాయాలని, ఇంగ్లీష్ పదాలు అనర్గళంగా మాట్లాడం రావాలని, లెక్కలలో అంకెలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు, తప్పనిసరిగా వచ్చి ఉండాలని, తెలుగులో గుణింతాలు, పేరాల తప్పనిసరిగా బాల, బాలికలకు తెలిసి ఉండాలని, ఇలాగే ఇంగ్లీష్‌లో ఎక్కాలు తప్పనిసరిగా రావాలని ఆయన అన్నారు. సంబంధిత ఎస్పీ ఆర్పీలు మీ పరిధిలోని జీపీ స్కూల్ ఉపాధ్యాయులకు మూడు డివిజన్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని, రెండు నెలలో తెలుగులో వాఖ్యాలు పేరాగ్రాఫ్‌లు తప్పనిసరిగా బాలబాలికలకు వచ్చే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఎస్పీఆర్పీలు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేసి రిపోర్టు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఎస్పీఆర్పీలు రమేష్, బిక్షు, వెంకటరత్నం, జయప్రకాష్, రామారావు, ప్రసాద్, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం, కూసుమంచి, వైరా టౌన్, మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు టౌన్, మణుగూరు రూరల్, సుజాతనగర్, టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364